PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd
Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna
హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 75 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 06 రూ - 03/- గురువారం 14 మార్చి 2024



5లో

కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు అందించుట లక్ష్యంగా చర్యలు



2లో

ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

# మహిళల కోసం 'నారీ న్యాయ్ గ్యారెంటీ'






పేదింటి మహిళకు ప్రతి ఏడాది రూ.1 లక్ష ఆర్థిక సాయం
: మహిళలకు కాంగ్రెస్ 5 గ్యారంటీలు
నగదును ప్రతి ఏటా పేదల ఖాతాల్లోకి బదిలీ చేస్తామని హామీ
కేంద్ర నియామకాల్లో నారీమణులకు 50 శాతం కోటా
వివరాలతో మల్లికార్జున ఖర్గే వీడియో విడుదల

2లో.

# ఏడు శాతం రైతులకు రైతుబంధు కట్



- తెలంగాణ సర్కార్ సంచలన నిర్ణయం..
- రైతుబంధులో సీలింగు మొదలు పెట్టిన ప్రభుత్వం
- ఏడు శాతం రైతులకు రైతుబంధును కట్ చేయడానికి నిర్ణయం
- ఈ ఏడు శాతంలో పాడుబడ్డ భూములు(సాగులో లేని భూములు),
- ట్యాక్స్ పేయర్స్, పలువురు పొలిటికల్ లీడర్లకు సంబంధించిన భూములు




**హైదరాబాద్, మార్చి 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో రైతుబంధు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం తీసుకుంది. రైతుబంధులో సీలింగ్ను ప్రభుత్వం మొదలు పెట్టింది. ఇందులో భాగంగా రాష్ట్రంలో ఏడు శాతం రైతులకు రైతు బంధును కట్ చేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. వివరాల ప్రకారం.. తెలంగాణలో రైతుల కోసం అమలవుతున్నతీసుకుంది. రైతుబంధులో సీలింగ్ను మొదలుపెట్టింది. ఇందులో భాగంగా ఏడు శాతం రైతులకు రైతుబంధును కట్ చేయడానికి నిర్ణయించింది. ఈ ఏడు శాతంలో పాడుబడ్డ భూములు (సాగులో లేని భూములు), ట్యాక్స్ పేయర్స్, పలువురు పొలిటికల్ లీడర్లకు సంబంధించిన భూములు ఉన్నాయి. వీరి భూములకు రైతు బంధు కట్ చేసేందుకు కేబినెట్ కూడా ఆమోదం తెలిపినట్లు సమాచారం.

# 72 మందితో బీజేపీ రెండో జాబితా విడుదల



మెదక్ నుంచి రఘునందన్ రావు,
మహబూబాబాద్ నుంచి సీతారాం నాయక్...
మహబూబ్ నగర్ నుంచి డీకే అరుణ, నల్గొండ నుంచి సైదిరెడ్డి పోటీ
పెద్దపల్లి నుంచి గోమాస శ్రీనివాస్, ఆదిలాబాద్ నుంచి నగేశ్ పేర్లు

2లో.

# టీఎస్ నుంచి టీజీ మార్పుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్


## గెజిట్ నోటిఫికేషన్ విడుదల

**హైదరాబాద్, మార్చి 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత అప్పటి ప్రభుత్వం టీఎస్గా నామకరణం చేస్తూ వాహనాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను కొనసాగించింది. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత టీఎస్ పేరును టీజీగాగా మార్చాలని నిర్ణయించడం తెలిసిందే. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర వాహనాల రిజిస్ట్రేషన్ ప్లేట్లను టీఎస్ నుండి టీజీకి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ మేరకు కేంద్ర ఉపరితల రవాణా శాఖ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది.కాంగ్రెస్ ప్రభుత్వం ఇదివరకే నిర్ణయం గత కేబినెట్ భేటీలో తెలంగాణ స్టేట్ బదులుగా తెలంగాణ గవర్నమెంట్ అని మార్చాలని నిర్ణయించారు సీఎం రేవంత్ రెడ్డి. దీంతో టీఎస్ అని ఉన్న వాహనాలు, ఇతర సంస్థల పేర్లు టీజీ అని మారుస్తారా అనే సందేహాలు వ్యక్తమయ్యాయి. ప్రస్తుతం ఉన్న టీఎస్ నెంబర్ ప్లేట్లను మార్చుకోవాల్సిన అవసరం లేదని.. కొత్తగా కొనుగోలు చేసిన వాహనాలకే నెంబర్ ప్లేట్లను ఇలా రిజిస్టర్ చేస్తారని సైతం




ప్రచారం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం కోరినట్లుగానే రాష్ట్ర రిజిస్ట్రేషన్ కోడ్ను టీఎస్ నుంచి టీజీ మార్పు చేస్తూ కేంద్ర రవాణాశాఖ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది.

# ఈసీకి ఎలక్టోరల్ బాండ్స్ వివరాలను సమర్పించిన ఎస్బీఐ




2లో.

ఎలక్టోరల్ బాండ్స్ వివరాల సమర్పణకు అదనపు సమయం కోరిన ఎస్బీఐపై సుప్రీం గుస్సా
సుప్రీం తీర్పు నేపథ్యంలో ఈసీకి బాండ్స్ వివరాలు అందజేసిన ఎస్బీఐ
దశలవారీగా ఈసీ వెబ్సైట్లోకి ఈ వివరాల అప్లోడ్
మార్చి 15 కల్లా సమాచారం ప్రజల ముందుకొచ్చే ఛాన్స్

# ఎన్నికల సభలకు లేని నొప్పి..

కేసీఆర్పై కాంగ్రెస్ వ్యంగ్యాస్త్రాలు..!
బీఆర్ఎస్ కదనభేరి సభలో కాంగ్రెస్పై గులాబీ బాస్ విమర్శలు
చట్టసభకు డుమ్మా కొడుతున్న కేసీఆర్ను ఎందుకు గెలిపించాలంటూ కాంగ్రెస్ ధ్వజం
ఈసారి గెలిపిస్తే సభకు రాకుండా సల్లగా జారుకునేటందుకా? అంటూ నిలదీసిన కాంగ్రెస్
దొరికిన కాడికి దోచుకోవడం ఫాంహౌస్లో దాయడం కాంగ్రెస్ పార్టీకి చేతకాదని చురకలు

# అసెంబ్లీకి రావడానికి ఎందుకో..



**హైదరాబాద్, మార్చి 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్పై టీకాంగ్రెస్ సెటైరికల్ ట్వీట్ చేసింది. అసెంబ్లీ సమావేశాలకు దూరంగా ఉంటూ పార్టీ సభలకు మాత్రం హాజరుకావడం పట్ల వ్యంగ్యాస్త్రాలు సంధించింది. మంగళవారం కరీంనగర్లో బీఆర్ఎస్ కదనభేరి సభకు హాజరైన కేసీఆర్.. కాంగ్రెస్పై దుమ్మెత్తిపోశారు. ఈ సభను ఉద్దేశించి బుధవారం టీకాంగ్రెస్ 'ఎక్స్' (గతంలో ట్విటర్) ద్వారా ఘాటుగా స్పందించింది. అసెంబ్లీకి రావాలంటే వచ్చే కాలు నొప్పి ఎన్నికల సభకు పోవడానికి లేదా? అంటూ ప్రశ్నించింది. చట్టసభకు రాకుండా ఉంటున్న మిమ్మల్ని ఎందుకు గెలిపించాలి? అంటూ నిలదీసింది. ఈసారి గెలిపిస్తే సభకు రాకుండా సల్లగా జారుకునేటందుకా? అని ప్రశ్నించింది. గతంలో మీది దద్దమ్మ ప్రభుత్వం, చేతగాని పాలన అనే ప్రజలు మిమ్మల్ని ఇంటికి పంపించారని విమర్శలు గుప్పించింది. దొరికిన కాడికి దోచుకోవడం ఫాంహౌస్లో దాయడం కాంగ్రెస్ పార్టీకి చేతకాదని తెలిపింది. కాగా, కేసీఆర్ తుంటి ఎముక మార్పిడి ఆపరేషన్ జరగడంతో అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాలేదు. అయితే, అదే సమయంలో నల్గొండ, కరీంనగర్లో బీఆర్ఎస్ పార్టీ సమావేశాలకు హాజరుకావడంపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి.

# నన్ను ఎవరూ కిడ్నాప్ చేయలేదు



హైడ్రామా మధ్య కేసీఆర్ నివాసం వద్ద ప్రత్యక్షమైన ఆరూరి రమేశ్...

2లో

తనను ఎవరూ కిడ్నాప్ చేయలేదని స్పష్టీకరణ...

# 72 మందితో బీజేపీ

**మెదక్ నుంచి రఘునందన్ రావు, మహబూబాబాద్ నుంచి సీతారాం నాయక్...**

**మహబూబ్ నగర్ నుంచి డీకే అరుణ, నల్గొండ నుంచి సైదిరెడ్డి పోటీ**

**పెద్దపల్లి నుంచి గోమాస శ్రీనివాస్, ఆదిలాబాద్ నుంచి నగేశ్ పేర్లు**

**రెండు జాబితాల్లో కలిపి 15 స్థానాలకు అభ్యర్థుల ఖరారు**



**హైదరాబాద్, మార్చి 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** రానున్న లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేసే 72 మంది అభ్యర్థులతో కూడిన రెండో జాబితాను బీజేపీ బుధవారం విడుదల చేసింది. ఇందులో తెలంగాణ నుంచి ఆరుగురి పేర్లు ఉన్నాయి. మెదక్ నుంచి రఘునందన్ రావు, మహబూబ్ నగర్ నుంచి డీకే అరుణ, మహబూబాబాద్ నుంచి సీతారాం నాయక్, నల్గొండ నుంచి సైదిరెడ్డి, పెద్దపల్లి నుంచి గోమాస శ్రీనివాస్, ఆదిలాబాద్ నుంచి నగేశ్ పేర్లను ప్రకటించింది. మొదటి జాబితాలో 9 లోక్ సభ స్థానాల్లో అభ్యర్థులను ప్రకటించింది. దీంతో 15 లోక్ సభ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించినట్లయింది. దీంతో తెలంగాణలోని 17 లోక్ సభ స్థానాలకు గాను మరో రెండు చోట్ల మాత్రమే ప్రకటించాల్సి ఉంది. ఖమ్మం, వరంగల్ లోక్ సభ అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది.ఆదిలాబాద్ నుంచి 2019లో బీజేపీ నుంచి సోయం బాపురావు విజయం సాధించారు. గత ఎన్నికల్లో బీజేపీ నుంచి తెలంగాణలో నలుగురు ఎంపీలుగా గెలిచారు. ఇందులో ముగ్గురికి మొదటి జాబితాలోనే టిక్కెట్ దక్కింది. రెండో జాబితాలో ఆదిలాబాద్ నుంచి మరొకరికి టిక్కెట్ ఇచ్చారు. ఈ రోజు విడుదల చేసిన 72 అభ్యర్థుల్లో దాద్రా నగర్ హవేలీ నుంచి 1, తెలంగాణ నుంచి 6, ఢిల్లీ నుంచి 2, గుజరాత్ నుంచి 7, హర్యానా నుంచి 6, హిమాచల్ ప్రదేశ్ నుంచి 2, కర్ణాటక నుంచి 20, మధ్యప్రదేశ్ నుంచి 5, మహారాష్ట్ర నుంచి 20, త్రిపుర నుంచి 1, ఉత్తరాఖండ్ నుంచి 2 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించారు.

# ఈసీకి ఎలక్టోరల్ బాండ్స్ వివరాలను సమర్పించిన ఎస్‌బీఐ

**హైదరాబాద్, మార్చి 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఎన్నికల బాండ్ల వివరాలను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మంగళవారం సమర్పించినట్టు ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా పేర్కొంది. ఏ పార్టీ కోసం ఎవరెవరూ ఈ బాండ్స్ కొన్నదీ ఎస్బీఐ ఈసీకి నివేదించినట్టు సంబంధిత వర్గాలు తెలిపాయి. అయితే, రా డేటాగా ఉన్నట్టు తెలుస్తోంది. దీన్ని మరింత సరళీకరించాలని విశ్వసనీయ వర్గాలు వ్యాఖ్యానించాయి. దశలవారీగా ఈసీ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసి, మార్చి 15 కల్లా సమాచారం మొత్తాన్ని ప్రజలకు అందుబాటులో తెచ్చేందుకు ఈసీ ప్రయత్నిస్తున్నట్టు సమాచారం. దేశ సర్వోన్నత న్యాయస్థానం ఇటీవల ఎన్నికల బాండ్లకు చట్టబద్ధత లేదని తీర్పు వెలువరించింది.గత్యంతరం లేక ఎస్బీఐ సుప్రీం ఆదేశాలకు తలొగ్గింది.రాజకీయ పార్టీలు పారదర్శకంగా నిధులు సేకరించేందుకు 2018లో ఎన్నికల బాండ్ల పథకం ప్రారంభమైన విషయం తెలిసిందే. ఈ బాండ్లను ఎస్బీఐ జారీ చేస్తుంది. నాటి నుంచి ఇప్పటివరకూ ఎస్బీఐ మొత్తం రూ. 16,518 కోట్ల విలువైన ఎన్నికల బాండ్లను 30 విడతల్లో జారీ చేసింది. అయితే, బాండ్లు ఎవరు కొన్నదీ, ఏ పార్టీ కోసం కొన్నదీ మొదలైన వివరాలు గోప్యంగా ఉంచుతారు. ఇది ప్రజల సమాచార హక్కుకు భంగమని వ్యాఖ్యానించిన సుప్రీం కోర్టు ఎన్నికల బాండ్ల పథకాన్ని ఇటీవల రద్దు చేసింది.

# ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



**హుజూరాబాద్, మార్చి 13(పిసిడబ్ల్యూ న్యూస్):** పద్మశాలిల చిరకాల కోరిక పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేయడంపై హుజూరాబాద్ నియోజక వర్గం పద్మశాలి సంఘం, నాయకులు బుధవారం హర్షం వ్యక్తం చేశారు. హుజ రాబాద్ పద్మశాలి సంఘం నాయకులు వేముల యాదగిరి, జిల్లా పద్మశాలి సంఘం కో కన్వీనర్ చిలకమారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇందుకు సహకిరించిన నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పది సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వం పద్మశాలీలను నిర్లక్ష్యం చేసిందని ఇప్పటికైనా ఈ ప్రభుత్వము పద్మశాలిను గుర్తించి కార్పొరేషన్ ను ఏర్పాటు చేయడం అభినందనీమని అన్నారు. ముఖ్యమంత్రి కి హుజురాబాద్ పద్మశాలి కుల బాంధవుల తరఫున కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. కానీ రాబోవు రోజులలో మా పద్మశాలి కుల బాంధవులలో ఒకరికి ఎమ్మెల్సీ పదవి కేటాయిస్తూ మంత్రి పదవి ఇవ్వాలని ఈ సందర్భంగా ముఖ్య మంత్రికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రణవ్ సేవాదళం వ్యవస్థాపక అధ్యక్షులు ఇప్పలపల్లి చంద్రశేఖర్, బండారి సదానందం, వడ్డేపల్లి రాజగోపాల్, ఇప్పలపల్లి చంద్రశేఖర్ ఎలగందుల వెంకటేశ్వర్లు, దోమల కోటిలింగం, కూరపాటి రామచంద్రం, కొక్కుల రవి, కోమటి శ్రీనివాస్, కేఆర్ బిక్షపతి, గాజ సంప త్, వడ్డేపల్లి మధు, కొక్కుల అశోక్ ,మాచన రమేష్, గడ్డం సంపత్ ,కోడూరి శ్రీనివాస్, ఆడెపు శివకృష్ణ ,వంగ చంద్రమౌళి, సబ్బని వెంకటేశ్వర్లు దాసి సదానందం, సంగేం భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## సంతాపం ప్రకటించిన పిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీ పాల్ రెడ్డి



**నడికూడ, మార్చి 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** నడికూడ మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాయపర్తి లో పనిచేస్తున్న ఫిజికల్ సైన్స్ స్కూల్ అసిస్టెంట్ మారపెల్లి రమేష్ బాబు తండ్రి మారపెళ్ళి అంకుస్ ఇటీవల అనారోగ్య కారణాల చేత మృతి చెందడం జరిగింది. విషయం తెలిసిన పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డి పరకాల నాగారం లో రమేష్ బాబు కుటుంబాన్ని పరామర్శించి అంకుస్ చిత్రపటానికి పూలమాల వేసి, శ్రద్ధాంజలి ఘటించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతినీ తెలియజేశారు. అనంతరం శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ ఎ ఉపాధ్యాయులకైనా ఆపద వచ్చిన పిఆర్టియు సంఘం ముందుంటుందని, తన బాధ్యతను నిర్వర్తిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అధ్యక్షులు మందల తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి పలిత శ్రీహరి, పి ఆర్ టి యు వరంగల్ జిల్లా అధ్యక్షులు ఈదునూరి రవీందర్ రెడ్డి, నల్లబెల్లి మండల శాఖ మండల శాఖ అధ్యక్షు లు లక్కిరెడ్డి మహేందర్ రెడ్డి, నడికుడ మండల శాఖ అధ్యక్షులు అచ్చ సుదర్శన్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా పిఆర్టియు మాజీ ప్రధాన కార్యదర్శి జాలీ రాఘవరెడ్డి, పి ఆర్ టి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మంత్రి లింగమూర్తి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నూతి వేణుగోపాలస్వామి, రవికుమార్ పాల్గొన్నారు.

# ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లు

**రెడ్ల కుంట ఎత్తిపోతల పథకం, ఉత్తమ్ పద్మావతి ఎత్తిపోతల పథకం పునరుద్ధరణ పనులకు రూ. 53 కోట్ల 58 లక్షలు మంజూరు. సాగులోకి 25 వేల ఎకరాలు. రెండు నియోజక వర్గాల్లో ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్స్ మంజూకి హామీ**

**ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క.**





**హైదరాబాద్, మార్చి 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఆదిశగా ఆర్థిక వనరులు సమకూరుస్తూ దృఢసంకల్పంతో పనిచేస్తుందని ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క అన్నారు. బుధవారం కోదాడ నియోజక వర్గంలో ని రెడ్ల కుంట గ్రామంలో రూ. 47 కోట్ల 64 లక్షలతో చేపట్టనున్న నూతనంగా రెడ్ల కుంట ఎత్తిపోతల పథకం అలాగే రూ.5. కోట్ల 30 లక్షలతో ఉత్తమ్ పద్మావతి ఎత్తిపోతల పథకం పునరుద్ధరణ పనుల శిలాఫలకాలకు రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, స్థానిక శాసన సభ్యులు నలమాద ఉత్తమ్ పద్మావతి లతో కలసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం లో చేపట్టిన లిఫ్ట్ లు గత ప్రభుత్వం పట్టించక పోవడంతో సాగునీరు అందక రైతాంగం అనేక ఇబ్బందులు పడ్డారని అన్నారు. ఈ ప్రాంతంలో చేపట్టే రెండు లిఫ్ట్ ల ద్వారా 25 వేల ఎకరాలు సాగు నీరు అందుతుందని వివరించారు. గత పాలకులు కమీషన్ల పై ఎక్కువ దృష్టి పెట్టడంతో రాష్ట్రంలో అభివృద్ధి సజావుగా సాగలేదని నష్టం ఎంతో జరిగిందని స్పష్టం చేశారు. హుజూర్ నగర్, కోదాడ నియోజక వర్గాల్లో స్థల పరిశీలన జరిగిన తదుపరి పేద పిల్లల నాణ్యమైన విద్యానందించే దిశగా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్స్ నిర్మిస్తామని అన్నారు. అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులు అందిస్తామని అలాగే ఇందిరమ్మ అభయ హస్తం ద్వారా అందించే ఆరు గ్యారెంటీలు ప్రభుత్వం పక్కాగా అమలు చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడకూడా విద్యుత్ కొరతలు లేవని నాణ్యమైన 24 గంటల విద్యుత్ అందిస్తున్నామని అన్నారు. పేదలకు 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా, రూ. 500 లకే గ్యాస్ సిలెండర్ , మహాలక్ష్మి ద్వారా బస్సులలో ఉచిత ప్రయాణం అందిస్తున్నామని అలాగే మహిళలకు వడ్డీ లేని రుణాలు కింద రూ. 1500 కోట్లు నిధులు విడుదల చేయడం జరిగిందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు నిర్మాణానికి రూ.5 లక్షలు అందచేయడం జరుగుతుందని ఈ పథకం భద్రాద్రి రాముడు సన్నిధిలో రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించడం జరిగిందని ఇకపై ప్రతి నియోజక వర్గంలో పేదలకు 3500 ఇండ్లను అందిస్తామని పేర్కొన్నారు. గత పాలకులు రాష్ట్రంలో అభివృద్ధి పేరుతో 6 లక్షల 71 వేల కోట్లు అప్పులు చేసినారని పేర్కొన్నారు.రాష్ట్ర నీటి పారుదల , పౌర సరఫరాల శాఖ మంత్రి మాట్లాడుతూ నూరు శాతం పనిచేసే విదంగా అన్ని లిఫ్ట్ లకు నిధులు మంజూరు చేసేందుకు ప్రతిపాదనలు అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రెండు లిఫ్ట్ లకు రూ. 53 కోట్ల 58 లక్షలు మంజూరు చేయడం జరిగిందని దాదాపు 25 వేల ఎకరాలు సాగునీరు అందుతుందని అన్నారు. కోదాడలో 100 పడకల ఆసుపత్రికి శ్రీకారం చుట్టమని త్వరలో రాష్ట్రంలో అర్హులైన వారికి నూతన రేషన్ కార్డులు అందించనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్, సి.ఈ. రమేష్ బాబు, ఈ.ఈ ప్రేమ్చంద్, మాజీ శాసన సభ్యులు వి. చందర్ రావ్, ఆర్.డి.ఓ సూర్యనారాయణ, వివిధ శాఖల అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల కోసం 'నారీ న్యాయ్ గ్యారెంటీ'

**హైదరాబాద్, మార్చి 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** పార్లమెంట్ ఎన్నికలు సమీపించడంతో... దేశవ్యాప్తంగా మహిళా ఓటర్లను ఆకట్టుకునే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో 'నారీ న్యాయ్ గ్యారెంటీ'ని ప్రకటించింది. ఇందులో భాగంగా బుధవారం మహిళలకు ప్రత్యేకంగా ఐదు గ్యారెంటీలను ప్రకటించింది. పేద కుటుంబాల్లోని మహిళలకు ఏడాదికి రూ.1 లక్ష ఆర్థిక సాయం అందిస్తామని ఆ గ్యారెంటీలో తెలిపింది. ఈ నగదును ప్రతి ఏటా పేదల ఖాతాల్లోకి బదిలీ చేస్తామని వెల్లడించింది. దీంతో పాటు కేంద్ర ప్రభుత్వ విభాగాల్లో కొత్తగా చేపట్టే నియామకాల్లో నారీమణులకు 50 శాతం కోటా ఇవ్వనున్నట్లు తెలిపింది. 'మహాలక్ష్మి', 'ఆది ఆబది-పూరా హక్', 'శక్తి కా సమ్మాన్', 'అధికార్ మైత్రి', 'సావిత్రీబాయి పూలే హాస్టల్' అనే ఐదు కీలక వాగ్దాలను మహిళల కోసం కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. మహాలక్ష్మి పథకం కింద పేద మహిళలకు రూ.1 లక్ష నగదు బదిలీ... ఆది అబది-పూరా హక్ కింద కేంద్ర ప్రభుత్వంలో చేపట్టే నియామకాల్లో 50 శాతం మహిళలకు ఇవ్వడం... శక్తి కా సమ్మాన్ పథకం కింద ఆశా, అంగన్వాడీ, మధ్యాహ్న భోజన పథకంలో విధులు నిర్వర్తించే మహిళలకు నెలవారీ జీతంలో కేంద్రం ఇచ్చే వాటా రెట్టింపు... అధికార్ మైత్రీ పథకంలో న్యాయపరమైన హక్కుల విషయంలో మహిళలను విద్యావంతులను చేసి వారికి సాధికారత కల్పించేందుకు వీలుగా ప్రతి పంచాయతీలో ఒక అధికార్ మైత్రి నియామకం... సావిత్రీబాయి పూలే హాస్టల్స్ పథకంలో భాగంగా ఉద్యోగం చేసే మహిళలకు రెట్టింపు హాస్టల్స్, ప్రతి జిల్లాలో కనీసం ఒక హాస్టల్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది.ఇందుకు సంబంధించి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఓ వీడియోను పోస్ట్ చేశారు. కొత్త రిక్రూట్‌మెంట్ ప్రకారం నియామకాల్లో సగం హక్కు మహిళలకు ఉంటుందని పేర్కొన్నారు. నారీ న్యాయ్ పేరుతో ఖర్గే ఈ హామీలను ప్రకటించారు. మరోవైపు భారత్ జోడో న్యాయ్ యాత్రలో ఉన్న రాహుల్ గాంధీ ఈ గ్యారెంటీలకు సంబంధించి వివరాలను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.

# నన్ను ఎవరూ కిడ్నాప్ చేయలేదు

**హైడ్రామా మధ్య కేసీఆర్ నివాసం వద్ద ప్రత్యక్షమైన ఆరూరి రమేశ్...**

**తనను ఎవరూ కిడ్నాప్ చేయలేదని స్పష్టీకరణ...**

-ఆరూరి రమేశ్ బీజేపీలో చేరుతారని ప్రచారం
-ప్రెస్ మీట్ పెట్టి బీఆర్ఎస్‌కు రాజీనామా చేస్తారని గుప్పుమన్న వార్తలు
-ప్రెస్ మీట్ నుంచి ఆయనను తీసుకెళ్లిన బీఆర్ఎస్ నాయకులు
-హైదరాబాద్‌లో కేసీఆర్ నివాసం వద్ద ప్రత్యక్షమైన ఆరూరి రమేశ్
-తాను బీఆర్ఎస్‌లోనే ఉన్నానంటూ స్పష్టీకరణ



**వరంగల్,మార్చి 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్ వ్యవహారంలో హైడ్రామా నడిచింది. హన్మకొండలో ఆయన మీడియా సమావేశం నిర్వహించి పార్టీకి రాజీనామా చేస్తారనే ప్రచారం సాగింది. ఈ నేపథ్యంలో ఆయన మీడియా సమావేశాన్ని పలువురు బీఆర్ఎస్ నాయకులు అడ్డుకొని... ఆయనను తీసుకెళ్లి... బుజ్జగించినట్లుగా వార్తలు వచ్చాయి. పార్టీకి రాజీనామా చేయవద్దని బీఆర్ఎస్ ముఖ్యనేత హరీశ్ రావు సహా పలువురు కోరినట్లుగా తెలుస్తోంది. రెండు రోజులుగా ఆరూరి రమేశ్ విషయంలో హైడ్రామా కొనసాగింది. చివరకు బుధవారం హైదరాబాద్‌లోని నందినగర్‌లో గల కేసీఆర్ నివాసానికి చేరుకున్నారు.పార్టీకి చెందిన పలువురు నాయకులు ఆయనను వరంగల్ నుంచి కేసీఆర్ నివాసానికి తీసుకు వచ్చారు. చర్చల కోసం కేసీఆర్ ఆయనను పిలిపించినట్లుగా చెబుతున్నారు. ఆరూరి రమేశ్ పార్టీ మారకుండా స్వయంగా కేసీఆర్ బుజ్జగించే పరిస్థితులు కనిపిస్తున్నాయి.

రమేశ్ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి బీజేపీలో చేరుతారనే ప్రచారం జోరుగా సాగింది. ఈ రోజు కేసీఆర్ నివాసం వద్ద ప్రత్యక్షమైన ఆరూరి రమేశ్ మాట్లాడుతూ... పార్టీకి చెందిన నేతలతో కలిసి తాను హైదరాబాద్ వచ్చానని స్పష్టం చేశారు. తాను బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నానని వెల్లడించారు. తాను నిన్న కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను కలిశానని చెబుతున్నారని... కానీ అందులో వాస్తవం లేదన్నారు.

**బీజేపీ నేత సీతారామ్ నాయక్ ఏమన్నారంటే...**

ఆరూరి రమేశ్ నిన్న అమిత్ షాను కలిశారని... బీజేపీలో చేరేందుకు కూడా ఆయన సిద్ధమయ్యారని తెలిపారు. ఈ రోజు ప్రెస్ మీట్ పెట్టి ప్రకటన చేస్తానని చెప్పారని... ఈ క్రమంలో బీఆర్ఎస్ నేతలు వచ్చి ఆయనను అడ్డుకున్నారని వెల్లడించారు. బీఆర్ఎస్ నేతలు... రమేశ్ రాజకీయ జీవితాన్ని నాశనం చేయాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రమేశ్ తన ఇష్టపూర్తిగా బీజేపీలో చేరాలని నిర్ణయించుకున్నారని తెలిపారు. తనకు బీఆర్ఎస్ చేసిన అన్యాయంపై 151 పుస్తకాలు రాయవచ్చునన్నారు. గతంలో దళితులకు బీఆర్ఎస్ ఏం చేసిందో చెప్పాలన్నారు. ఇదివరకు ఎప్పుడైనా ఆరూరికి ఎర్రబెల్లి దయాకరరావు మద్దతుగా నిలిచారా? అని ప్రశ్నించారు

# 58, 60వ డివిజన్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి

**హనుమకొండ ప్రతినిధి, మార్చి 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** 58, 60వ డివిజన్ లో పలు అబివృద్ధి పనుల ప్రారంభోత్సవం తో పాటు పలు అభివృద్ధి పనులకు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. బుధవారం రోజున హన్మకొండ 58 వ డివిజన్లో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసారు. డివిజన్‌లో %చీ+టాం% కాలని ఆర్చ్ నుండి రాజ్ కుమార్ ఇంటి వరకు 40.25 లక్షల అభివృద్ధి నిధులతో సి.సి. రోడ్డు నిర్మాణ పనులకు మరియు అదే డివిజన్ లో శ్రీ లక్ష్మి నగర్ లో ఇంటి నెంబర్ 2-9-546 నుండి 2-9-539/4 వరకు 15.90 లక్షల అభివృద్ధి నిధులతో సిసి డ్రై న్ సిసి రోడ్డు నిర్మాణం, ముదిరాజ్ స్మశాన వాటిక నిర్మాణానికి రూ.12.50 లక్షలతో నిర్మాణానికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసారు. 60 వ డివిజన్ లో ఐ లవ్ వడ్డేపల్లి ఫౌంటెన్‌ను, ముస్లిం ఏరియాలో నిధులతో సిసి రోడ్డు నిర్మాణానికి



శంకుస్థాపన చేసారు. అనంతరం డివిజన్ లో పలువురు బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. అదేవిధంగా అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఈ సందర్భంగా పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో ఆరిఫ్, ఇమ్రాన్, సతీష్, శివ, భూక్యా నరేష్, రవి, అక్మల్, తదితరులు ఉన్నారు. ఎన్నికలకు ముందు డివిజన్ లో ఇంటింటికి తిరుగుతూ ప్రజల నుండి వచ్చిన సమస్యలను తెలుసుకొనడం జరిగిందని వాటిని పరిష్కరించడమే తన ధ్యేయమని అన్నారు. కాలనీలో మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మొహమ్మద్ అజీజ్ ఖాన్, డివిజన్ అద్యక్షుడు తాళ్ళపల్లి సుధాకర్, మాజీ కార్పోరేటర్ ఏ. నాగరాజు, 60వ డివిజన్ అధ్యక్షులు ఏనుకోటి పున్నమి చందర్, కాంగ్రెస్ పార్టీ నేతలు శ్రవణ్, బంక సంపత్ యాదవ్, తోట పవన్, తాళ్ళపల్లి విజయ్, మహమ్మద్ ముస్తాక్ నేహాళ్, తాళ్ళపల్లి మేరీ, మండల సమ్మయ్య, శ్రీ లక్ష్మినగర్ కాలని అద్యక్షుడు వెంకటేశ్వర్లు, నాగేశ్వర్ రావు, జాషువ, మురళి, లలిత భాస్కర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# శిలాఫలకాలు కూల్చడం అనాగరికం..!

**హనుమకొండ ప్రతినిధి, మార్చి 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** బిఆర్ఎస్ ప్రభుత్వంలో అభివృద్ధి పనుల కోసం వేసిన శిలాఫలకాల శంకు స్థాపనలు కూల్చడం అనాగరిక చర్య అని బిఆర్ఎస్ కార్పొరేటర్ ఇండ్ల నాగేశ్వర్ రావు అన్నారు. బుధవారం బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో బుధవారం రోజున ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వరంగల్ పశ్చిమ నియోజక వర్గంలోని వేల కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని వివరించారు. ఈక్రమంలో వడ్డేపల్లిలోని ముదిరాజ్ వాడలో రోడ్ వైడనింగ్ కోసం రూ.45 లక్షల నిధులతో చేపట్టిన పనులకు సంబంధించిన శిలాఫలకాన్ని ఏర్పాటు చేయగా, గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారని, శిలాఫలకం ఉన్న దగ్గర కాంగ్రెస్ పార్టీ వారు ఫ్లెక్సీ ని ఏర్పాటు



చేశారని, ఇట్టి శిలాఫలకాన్ని ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్, బీజేపీ నేతలు నిధులు తీసుకొచ్చి, అభివృద్ధి చేసి చేతల్లో చూపాలని, కూల్చివేతల్లో కాదని, ఇప్పటి వరకు కాంగ్రెస్ ఎమ్మెల్యే నాయిని పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధికి ఎన్ని నిధులు తెచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ తెచ్చిన నిధులకే నేడు శంకుస్థాపనలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. దమ్ము ఉంటే ప్రత్యేక నిధులు తీసుకురావాలని అన్నారు. కాగా శిలాఫలకాన్ని ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సీపీ, మున్సిపల్ కమిషనర్, హనుమకొండ ఏసీపీ ని మెమోరాండం సమర్పించామన్నారు. కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, బిఆర్ఎస్ నేతలు చెన్నం మధు, సంకు నర్సింగ్, సోదా కిరణ్, ఇమ్మడి లోహితా రాజ్, బీఆర్ఎస్ నాయకులు నయీ ముద్దీన్, పులి రజినీకాంత్, దువ్వ కనకరాజ్, ఖలీల్, శ్రీకాంత్ చారి, కళ్యాణ్, ప్రభు, చిన్నా, ఇస్మాయిల్, తదితరులు ఉన్నారు.

# ఎన్నికల సంఘం నియామావళి మీడియా పాటించాలి

**- మీడియా ప్రతినిధులకు శిక్షణ శిబిరం**

**వరంగల్ 13, మార్చి (పిసిడబ్ల్యూ ప్రతినిధి):** కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పి.ప్రావీణ్య ఆదేశాల మేరకు బుధవారం వరంగల్ లోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్‌లో ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు ఎన్నికల సంఘం నియామావళికి లోబడి ఎంసిసీ, ఎంసీఎంసీ (మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ), సోషల్ మీడియా తదితర అంశాలపై అవగాహన,శిక్షణ శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ అవగాహన కార్యక్రమంలో త్వరలో జరిగే లోకసభ ఎన్నికలలో ఎంసిసీ, ఎంసీఎంసీ, పెయిడ్ న్యూస్, సోషల్ మీడియా అంశాలపై మాస్టర్ ట్రైనర్లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కూలంకషంగా వివరించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ ఛైర్ పర్సన్ గా మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని, ఎంసీఎంసి కమిటీ ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం, ప్రచురణ , ముందస్తు అనుమతి లేకుండా ప్రకటనలను ప్రసారం చేయడం, సంబంధిత అభ్యర్థి ప్రచార వ్యయంలో వాటిని లెక్కించడం, సోషల్




మీడియాలో అభ్యర్థులు రాజకీయ పార్టీల ప్రకటనలకు ప్రి సర్టిఫికేషన్ అయిన తదుపరి మాత్రమే ప్రచురణ, పోస్ట్, ప్రసారం చేయాలని, కేబుల్ చాన్నేళ్లలో, సోషల్ మీడియా లో ప్రసారమయ్యే, పోస్టు చేయబడే అన్ని వార్తలు కలెక్టరేట్‌లో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్‌లో 24/7 ఎంసీఎంసీ పర్యవేక్షిస్తుంది. సోషల్ మీడియాగా పిలువబడే ఫేస్బుక్, ట్విట్టర్, ఇన్స్టాగ్రామ్, యుట్యూబ్ ల ద్వారా ప్రచారమయ్యే వార్తలను సోషల్ మీడియా పర్యవేక్షణ బృందం నిత్యం పరిశీలిస్తూ ఎంసిసి నిబంధనలు అతిక్రమించినచో సంబంధిత వ్యక్తులు,మీడియా పై ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని,పోలింగ్కు ఒక రోజు ముందు, పోలింగ్ రోజు ఏదేని అడ్వర్టైజ్మెంట్స్ ఇవ్వాల్సి ఉంటే ఖచ్చితంగా మీడియా సర్టిఫికేషన్ పొందిన తదుపరి



ప్రచురించాలని వివరించడం జరిగింది. అనంతరం ఎంసీఎంసి, సోషల్ మీడియాపై మీడియా ప్రతినిధుల సందేహాలను ఎంసీఎంసి, సోషల్ మీడియా బాధ్యులు, మాస్టర్ ట్రైనర్లు నివృత్తి చేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో జిల్లా మీడియా నోడల్ అధికారి ఆయుబ్ అలీ, జిల్లా యం సి సి నోడల్ అధికారి బాల కృష్ణ, ఎంసీఎంసి సభ్యులు ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ శ్రీధర్, మెండు రవీందర్, సోషల్ మీడియా సభ్యులు విష్ణువర్ధన్, మాస్టర్ ట్రైనర్ కృష్ణారెడ్డి, శ్రీనివాస్, ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఆపద మిత్ర శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**వరంగల్ ప్రతినిధి,మార్చి 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఆపద మిత్ర శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియం చేసుకోవాలని వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి అన్నారు. బుధవారం హసన్ పర్తి మండలం రామారం సమీపంలో ని సహ వికాస భవనంలో జిల్లా అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ప్రకృతి విపత్తుల సమయంలో సేవలను అందించేందుకు ఎంపిక చేసిన ఆపద మిత్ర వాలంటీర్ల మొదటి బ్యాచ్ శిక్షణ కార్యక్రమాన్నిజిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి ప్రారంభించారు. ఆపద మిత్ర వాలంటీర్లు ఈ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని సమాజానికి సేవలను అందించాలన్నారు. ఈ సందర్భంగా ప్రకృతి విపత్తుల సమయంలో ఎదురయ్యే ప్రతికూల పరిస్థితులు, విపత్తుల నిర్వహణ అంశాలను ఆపద మిత్ర వాలంటీర్లు అందించే సేవలు గురించి అవగాహన కల్పించారు. జిల్లా అగ్నిమాపక అధికారి, ఆపద మిత్ర శిక్షణ నోడల్ అధికారి మామిడి భగవాన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ శిక్షణ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి అశోక్, హనుమకొండ అగ్నిమాపక కేంద్ర అధికారి నాగరాజు, పరకాల అగ్నిమాపక అధికారి రాజేంద్రం, జిడబ్ల్యూఎంసీ డీ.ఎఫ్.వో శంకర్ లింగం, ఇండియన్ రెడ్ క్రాస్ రాష్ట్ర ఈసీ మెంబర్ ఇ. వి. శ్రీనివాస రావు, శిక్షణార్థులు తదితరులు పాల్గొన్నారు.




## మత్తు పదార్థాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి



**హనుమకొండ ప్రతినిధి, మార్చి 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** మత్తు పదార్థాల నియంత్రణకు అధికారులు కట్టుదిట్టమైన చర్యల చేపట్టాలని పోలీస్, ఎక్సైజ్, టీఎస్ న్యాబ్, రైల్వే, జిఆర్పి, విద్యాశాఖ, ఇతర శాఖల అధికారులను హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో మత్తు పదార్థాల నియంత్రణ పై ఆయా శాఖల అధికారులతో నెలవారి సమీక్ష సమావేశాన్ని బుధవారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రయివేట్ కళాశాలల్లో మత్తు పదార్థాల నియంత్రణ పై అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాల నిర్వహణతో సమాజంలో మార్పును తీసుకురావచ్చునని అన్నారు. ఈ సందర్భంగా వరంగల్ సెంట్రల్ జోన్ డిసిపి మహమ్మద్ అబ్దుల్ భారీ మాట్లాడుతూ.. ప్రతినెల రెండో బుధవారం నార్కోటిక్ కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మత్తు పదార్థాల నియంత్రణకు చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. మత్తు పదార్థాల కు సంబంధించిన సమాచారాన్ని డయల్ 100, సమీప పోలీస్ స్టేషన్ కు తెలియజేయాలన్నారు. విద్యాసంస్థల్లో మత్తు పదార్థాల నియంత్రణకు చేపడుతున్న చర్యలు గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు ఎన్ని కేసులు నమోదయ్యాయనే వివరాలను పోలీసు, ఎక్సైజ్, టిఎస్ న్యాబ్, రైల్వే, జిఆర్పి పోలీసులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో డిఈవో డాక్టర్ అబ్దుల్ హై, డిఎంహెచ్వో డాక్టర్ సాంబశివరావు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, అగ్రికల్చర్ జెడి రవీందర్ సింగ్, యూనివర్సిటీ లా కళాశాల ప్రొఫెసర్ శ్రీనివాస్, రైల్వే, జిఆర్పి, టీఎస్ న్యాబ్ అధికారులు, ప్రయివేట్ ఇంజనీరింగ్ కళాశాలల అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఆపద మిత్ర శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలి

**- హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి**



**హనుమకొండ ప్రతినిధి, మార్చి 13 (పిసిడబ్ల్యూ న్యూస్):**ఆపద మిత్ర శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ ఎ. వెంకట్ రెడ్డి అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం రామారం సమీపంలో ని సహ వికాస భవనంలో జిల్లా అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ప్రకృతి విపత్తుల సమయంలో సేవలను అందించేందుకు ఎంపిక చేసిన ఆపద మిత్ర వాలంటీర్ల మొదటి బ్యాచ్ శిక్షణ కార్యక్రమం బుధవారం ప్రారంభమైంది. ఈ శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆపద మిత్ర వాలంటీర్లు ఈ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని సమాజానికి సేవలను అందించాలన్నారు. ఈ సందర్భంగా ప్రకృతి విపత్తుల సమయంలో ఎదురయ్యే ప్రతికూల పరిస్థితులు, విపత్తుల నిర్వహణ అంశాలను ఆపద మిత్ర వాలంటీర్లు అందించే సేవలు గురించి అవగాహన కల్పించారు. జిల్లా అగ్నిమాపక అధికారి, ఆపద మిత్ర శిక్షణ నోడల్ అధికారి మామిడి భగవాన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ శిక్షణ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి అశోక్, హనుమకొండ అగ్నిమాపక కేంద్ర అధికారి నాగరాజు, పరకాల అగ్నిమాపక అధికారి రాజేంద్రం, జిడబ్ల్యూఎంసీ డీ.ఎఫ్.వో శంకర్ లింగం, ఇండియన్ రెడ్ క్రాస్ రాష్ట్ర ఈసీ మెంబర్ ఇ. వి. శ్రీనివాస రావు, శిక్షణార్థులు తదితరులు పాల్గొన్నారు.


## నూతన ఏసిపి నందిరాం నాయక్‌ను కలిసిన కేడల ప్రసాద్



**హనుమకొండ ప్రతినిధి, మార్చి 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ (ఏసిపి) లా , ఆర్డర్ - వరంగల్ నంది రామ్ నాయక్ నూతనముగా బాధ్యతలు స్వీకరించిన సందర్భాన్ని పురస్కరించుకొని, ధర్మ సమాజ్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కేడల ప్రసాద్ పటేల్ పుష్ప గుచ్ఛము అంద చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ శాంతి భద్రతల పరి రక్షణే ధ్యేయంగా పని చేస్తున్న పోలీసులకు ప్రజల సహాయ సహకారాలు అందిస్తేనే సమాజంలో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ఉంటాయని అన్నారు. ప్రజలు గుట్కాలకు, గంజాయికి, జూదానికి, మట్కాకి, మద్యపానానికి, ధూమపానానికి దూరంగా ఉండాలి అని అన్నారు. వీటి వల్లనే సమాజంలో అసాంఘిక కార్యకలాపాలు పెరిగి పోతున్నాయి అని, వీటి వల్లనే యువత నేర ప్రవృత్తి వైపు అడుగులు వేస్తున్నారు అని పై వాటి వల్లనే వీరి జీవితాలు జైళ్లలో మగ్గుతున్నాయి అన్నారు. ఇప్పటికయినా యువత పై వాటికి దూరంగా ఉండక పోతే చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుంది అని అన్నారు. ఆయన వెంట పోలేపాక ఏలీయా, కలకొట్ల సంజీవ, జవహర్ లాల్ నెహ్రూ నాయక్, రౌతు శ్రీనివాస్ తదితరులు ధర్మ సమాజ్ పార్టీ నాయకులున్నారు.

## కాంగ్రెస్ ములుగు జిల్లా మాజీ అధ్యక్షుడు నల్లెల కుమారస్వామి ప్రథమ వర్ధంతి హాజరైన మండల నాయకులు

**ములుగు జిల్లా, మార్చి 13 (పీసీడబ్ల్యూ న్యూస్):**జిల్లా కేంద్రం లోని ములుగు లో కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షుడు స్వర్గీయ శ్రీ నల్లెల కుమారస్వామి ప్రథమ వర్ధంతి సందర్భంగా గోవిందరావుపేట మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి తేళ్ల హరిప్రసాద్ మరియు యూత్ నాయకులు పొన్నం సాయి, బీసీ సెల్ నాయకులు చిక్కుల వెంకటేష్ నల్లెల కుమారస్వామి కుమారుడు భరత్ ను పరామర్శించి నల్లెల కుమారస్వామి లేని లోటు ఎవరు తీర్చలేనని ఆయన మరణం పార్టీకి కార్యకర్తలకు మరియు ఆయన కుటుంబానికి తీరని దుఃఖాన్ని మిగిల్చిందని వారు అన్నారు.




# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**గంగాధర,మార్చి 13(పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం మధురానగర్‌లో గంగాధర మండల ఆర్యవైశ్య సోదరులందరము కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలాభిషేకం చేసి స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది.వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసిన సందర్భంగా ఈ కార్యక్రమం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి గంగాధర ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు నలుమాచు హరికిషన్ ఉపాధ్యక్షుడు రేగురి కరుణాకర్ గౌరవ అధ్యక్షులు పడకంటి శ్రీనివాస్, వైశ్య సేవాదళ్ అధ్యక్షుడు దొంతుల వేణుగోపాల్, బొల్లం లక్ష్మీకాంతం,బొల్లం అనిల్, బొడ్ల పవన్, చిలివేణి మనోహర్, చిలువేని సతీష్ చిలువేని శ్రీనివాస్, కొత్త మహేష్, బోనగిరి రమేష్, నార్ల రామ్, గాదె శ్రీనివాస్, బొడ్లమునీందర్, గుండ సత్యనారాయణ, బిక్కు మల్ల నాగరాజు ఇట్టి కార్యక్రమానికి వైశ్య సోదరులందరూ పాల్గొన్నారు.

# మానవత్వానికి నిదర్శనం మన తూడి లచ్చయ్య



**గంగాధర, మార్చి 13(పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని రెండు వారాల క్రితం కార్ ఆక్సిడెంట్ ప్రమాదంలో మరణించిన గంగాధర మండలం కాచిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన యువకులు క్రి,,శే,,కోల విక్రమ్ మరియు క్రి,,శే,, కుంట రమేష్ గార్ల కుటుంబాలను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు తలో 10000/- రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగింది.కాచిరెడ్డిపల్లి గ్రామ యువకులు మరియు టిఎల్ యువసేన సభ్యులు పాల్గొనడం జరిగింది.

# విద్యార్థినీ, విద్యార్థులకు మోటివేషన్ క్లాసులు




**గంగాధర, మార్చి 13(పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలో కురిక్యాల గ్రామంలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో 8,9 మరియు 10వ తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు మోటివేషన్ క్లాసులు నిర్వహించడం జరిగినది ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ వక్త కెప్టెన్ డాక్టర్ లయన్ మధుసూదన్ రెడ్డి అడిషనల్ సెక్రెటరీ గారు కార్యక్రమంలో వారు విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదివి విజయం సాధించడానికి కావలసిన సోపానాలను వివరించారు అంతేకాకుండా అందరూ ఎవరికి విధేయులుగా ఉండాలో ఏ విధంగా ప్రణాళికను రూపొందించుకొని వారు ఎన్నుకున్న లక్ష్యాన్ని సాధించుకోవాలో వివరించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీమతి కమల గారు, లయన్స్ క్లబ్ ఆఫ్ గంగాధర జనరల్ సెక్రెటరీ లయన్ శ్రీరామ్ శ్రవణ్ ,లయన్స్ క్లబ్ ఆఫ్ రాజరాజేశ్వరి లయన్ శశికళ, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగినది.

# ఎస్ఎఫ్ఐ అభినందన సభ

**- విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికే ఎస్ఎఫ్ఐ టెన్త్ క్లాస్ టాలెంట్ టెస్ట్: రవి రాజా పరకాల సిఐ - విద్యార్థుల మొదటి మెట్టు పదవ తరగతి పరీక్షలు. ప్రిన్సిపల్ గర్ల్స్ హై స్కూల్ పరకాల - నిరంతరం విద్యార్థుల పక్షాన కొట్లాడే ఎస్ఎఫ్ఐ మీకు తోడుంటుంది**







**పరకాల, మార్చి 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల పట్టణంలోని గర్ల్స్ హైస్కూల్లో గత నెలలో నిర్వహించినటువంటి ఎస్ఎఫ్ఐ టెన్త్ క్లాస్ టాలెంట్ టెస్ట్ విజేతలను బహూకరించే అభినందన సభను పరకాల పట్టణ కమిటీ నిర్వహింన జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్ అధ్యక్షతన నిర్వహించిన సభలో ముఖ్యఅతిథిగా హాజరైన పరకాల పట్టణ సిఐ రవి రాజా మొదటి స్థానంలో నిలిచిన శారద హైస్కూల్ విద్యార్థి లక్ష్మీ రాజు, ద్వితీయ స్థానంలో నిలిచిన ఎస్ ఆర్ డి జి హై స్కూల్ విద్యార్థి డి సిరి లకు సీఐ అలాగే గర్ల్స్ హై స్కూల్ ప్రిన్సిపల్ ఎస్ఎఫ్ఐ షీల్డ్ మరియు రైటింగ్ బహుకరించారు. అలాగే సిఐ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ ప్రతి సంవత్సరం 10వ తరగతి చదివే విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తుందన్నారు. ఈ టాలెంట్ టెస్ట్ విద్యార్థుల్లో ఉన్నటువంటి సృజనాత్మకతను అలాగే తమలోని టాలెంట్ను వెలికితీయడానికే ఈ పరీక్ష యొక్క ముఖ్య ఉద్దేశమని అందులో భాగంగానే పరకాల మండలంలో టాలెంట్ టెస్ట్ నిర్వహించడం సంతోషకరమని నేటి ఇంటర్నెట్ ప్రపంచీకరణ యుగంలో యువత విద్యార్థులు సెల్ ఫోన్స్ పట్ల వాటి వాడకం పట్ల అప్రమత్తంగా ఉండాలని కేవలం తమ యొక్క అవసరాలు రీత్యా అత్యవసరాల రీత్యా మాత్రమే సెల్ ఫోన్స్ ని వాడాలని కోరారు. అలాగే డ్రగ్స్ మద్యపానానికి దూరంగా ఉంటూ తమ తల్లిదండ్రుల అలాగే వారి లక్ష్యాల వైపు ముందుకు సాగాలని టాలెంట్ టెస్ట్ నిర్వహించినటువంటి ఎస్ఎఫ్ఐకి అభినందన కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే గర్ల్స్ హై స్కూల్ ప్రిన్సిపల్ సార్ మాట్లాడుతూ విద్యార్థులు నిరంతరం తమ లక్ష్యాల కోసం పరిగెడుతూ సమాజ అవగాహన లోపించకూడదన్నారు. ఇట్లాంటి సందర్భాలలో విద్యార్థి సంఘాలు విద్యార్థులకు టాలెంట్ లిస్టు కార్యక్రమాలు అలాగే మహనీయుల జయంతి వర్ధంతి వారోత్సవాలు నిర్వహించడం సంతోషకరమని అభినందించారు. ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా సహాయ కార్యదర్శి స్టాలిన్ కాకతీయ యూనివర్సిటీ జస్వంత్ ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు మడికొండ ప్రశాంత్, మండల కార్యదర్శి ప్రేమ్, పరకాల పట్టణం అధ్యక్షులు బొచ్చు ఈశ్వర్ అలాగే పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు.

# 10వ తరగతి పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

**- గోదావరిఖనిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్**



**రామగుండం,మార్చి 13(పిసిడబ్ల్యూ న్యూస్):** రాబోయే 10వ తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ గోదావరిఖనిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించారు.పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటించి పరీక్ష సన్నద్ధత అంశాలను అడిగి తెలుసుకున్నారు.జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షల్లో మంచి మార్కులతో పాస్ అవ్వాలని విద్యార్థులు లక్ష్యంగా పెట్టుకోవాలని, పాఠశాలలో ఉపాధ్యాయులు అందించే సూచనలు పాటిస్తే తప్పనిసరిగా వంద శాతం ఉత్తీర్ణత సాధ్యమవుతుందని అన్నారు. 10వ తరగతిలో విద్యార్థులు పాసయ్యే విధంగా ఉపాధ్యాయులు బాధ్యత తీసుకోవాలని, ఉపాధ్యాయులు ప్రతిరోజు ఉదయం వేకప్ కాల్స్ చేయాలని, విద్యార్థులు ఉదయం రెండు గంటల పాటు చదువుకోవాలని, ప్రతిరోజు తప్పనిసరిగా పాఠశాలలో నిర్వహించే ప్రత్యేక తరగతులకు హాజరుకావాలని కలెక్టర్ సూచించారు.10వ తరగతి విద్యార్థుల కోసం పాఠశాలలో సెలవు దినాలలో సైతం ప్రత్యేక తరగతులు నిర్వహించడం జరుగుతుందని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ముఖ్యమైన పాఠ్యాంశాలతో కూడిన వర్క్ బుక్ లను విద్యార్థులకు పంపిణీ చేశామని, వాటిపై విద్యార్థులు సంపూర్ణ ప్రావీణ్యం కలిగి ఉండేలా ఉపాధ్యాయులు శిక్షణ అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఆసుపత్రులకు అవగాహన కార్యక్రమము



**పెద్దపల్లి జిల్లా, మార్చి 13: (పిసిడబ్ల్యూ న్యూస్):** పెద్దపల్లి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో ప్రేవేట్ ఆసుపత్రులకు, సింగరేణి, ధన్వంతరి ఎన్.టి.పి.సి ఆసుపత్రులకు గర్భస్థ పూర్వ, గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం – 1994, క్లినికల్ ఎష్టాబ్లిషిమెంట్ యాక్ట్ 2010, యం.టి.పి. యాక్ట్, బర్త్ మానిటరింగ్ సిస్టమ్ గురించి, డా. కె. ప్రమోద్ కుమార్, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి, పెద్దపల్లి అవగాహన కల్పించాము అని అన్నారు.గర్భస్థ శిశువుగా ఉన్నప్పుడు స్త్రీ లేదా పురుష లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే పరీక్షలు చేసినవారికి, చేయించుకున్నవారికి, అందుకు ప్రోత్సహించిన వారికి చట్టప్రకారం 3 మూడు సం.ల వరకు జైలు శిక్ష అలాగే పదివేలు జరిమాన విధించబడును. అలాగే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అల్ట్రా సౌండ్ స్కానింగ్ మిషన్ ద్వారా స్కానింగ్ చేసిన ప్రతి గర్భవతి వివరాలు ఫామ్ ఎఫ్ లో నింపి ఆ వివరాలను అన్ లైన్ లో నమోదు చేయాలి.అలాగే ప్రైవేట్ నర్సింగ్ ఆసుపత్రులు అనవసర సీజెరియన్ ద్వారా ప్రసవాలు చేయ కూడదు, సాధారణ ప్రసవాలను ప్రోత్సహిస్తూ సీజెరియన్ శాతం తగ్గించాలని అని అన్నారు. సాధా రణ ప్రసవాల వల్ల తల్లి, బిడ్డకు కలిగే ఆరోగ్య ప్రయోజనాలను తెలియాచేయాలని అన్నారు. అలాగే ఆసుపత్రుల అనుమతులు లేకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యం.టి.పి. అనుమతి లేకుండా ఏవరైనా గర్భస్రావాలు చేయకూడదు యంటిపి యాక్ట్ క్రింద సులువుగా అనుమతి పొందగలరు అని కోరారు.శ్రీ సి.హెచ్. మహేందర్, జిల్లా ఐటి మేనేజర్,హెల్త్ మెనెజ్ మెంట్ ఇన్ ఫేర్మేషన్ సిస్టం, బర్త్ మానిటరింగ్ సిస్టమ్ వెబ్ సైట్‌ల గురించి శిక్షణ కార్యక్రమము నిర్వహించారు. అలాగే ప్రతి ప్రైవేట్ ఆసుపత్రి ఈ వెబ్ సైట్ లలో ప్రతి నెల వివరాలను నమోదు చేయాలని అన్నారు. ఆసుపత్రికి వచ్చిన ప్రతి వ్యక్తికి ఏబిడి ఎం వెబ్ సైట్ ద్వారా అబాకార్డు జనరేట్ చేయాలి అని అవగాహన కల్పించారు. డా. పి. కృపాబాయి, డిప్యూటి డిమ్ అండ్ హెచ్ ఒ, డా. వాణిశ్రీ,డా.రాజమౌళి, ప్రోగ్రమ్ అధికారులు, శ్రీ యస్. వెంకటేశ్వర్లు డిప్యూటి డెమోలో పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**చిట్యాల,మార్చి 13 (పిసిడబ్ల్యు న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా. చిట్యాల మండల కేంద్రంలో. యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు.అలకొండ కుమార్. జిల్లా కన్వీనర్ .ఏకు రవీందర్. ఆధ్వ ర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. వారు మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీలకు ,బీసీ మైనార్టీలకు సంక్షేమ పథకాల అమలులో పెద్ద పీట వేస్తూ మంత్రివర్గంలో 6 గ్యారంటీలను తీర్మానం చేసి , మాదిగ ఉప కులాలకు, , మాల ఉప కులాలకు సపరేట్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఎస్సీలకు.ఎస్ టి లకు అభివృద్ధిలో దళితులను ఆర్థికంగా ముందుకు నడిపిస్తున్న.రాష్ట్ర ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు.కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.ఈ కార్యక్రమంలో చిట్యాల మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి, జిల్లా మహిళా అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి గారు, జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య, మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమరయ్య గారు, చిట్యాల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లకొండ కుమారు, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ ఏకు రవీందర్, టౌన్ కమిటీ ప్రధాన కార్యదర్శి శనిగరం మహేష్, గోల్కొండ నాగరాజు, జిల్లా యూత్ సెక్రెటరీ అందుగుల రాజు, బండి అజయ్, నైన్ పాక యూత్ అధ్యక్షులు ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి నేరెళ్ల సమ్మయ్య, ఓ బి సి మండల అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గారు, పెస్టిసైడ్స్ మండలాధ్యక్షులు గుమ్మడి సత్యనారాయణ రావు గారు, పర్లపెల్లి కుమార్ గారు, సరిగోమ్ముల సదయ్య, జిల్లా వికలాంగుల చైర్మన్ కడారి సారయ్య, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలి

**- జిల్లా మహిళా సాధికారత కోఆర్డినేటర్ దయా అరుణ**




**మంథని,మార్చి 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** మహిళలు తమకు ఉన్న హక్కులపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా మహిళా సాధికారత కోఆర్డినేటర్ దయా అరుణ అన్నారు.బుధవారం మంథని బాలికల పాఠశాల నందు జిల్లా మహిళా సాధికారత ఆధ్వర్యంలో మహిళా సాధికారత పై విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా మహిళ సాధికారత కోఆర్డినేటర్ దయా అరుణ మాట్లాడుతూ బాలికల ఉన్నత చదువులకు ఆటంకం కలిగించే విధంగా, బాల్యవివాహాలు చేయడం చట్ట రీత్యా నేరమని అన్నారు. మహిళలకు ప్రభుత్వం కల్పించే హక్కులపై వారు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. మహిళల కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చట్టాలు, టోల్ ఫ్రీ నెంబర్లు, బాల్య వివాహ నిరోధక చర్యలు, బాలికల ఉన్నత విద్యకు అందిస్తున్న కార్యక్రమాల గురించి ఆమె అవగాహన కల్పించారు.పిల్లల్లోని నైపుణ్యతను బయటకు తీసుకురావడం కోసం మహిళా చట్టాలపై అవగాహన కల్పిస్తూ మంథని పోలీస్ స్టేషన్ ను విద్యార్థులు సందర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సుమలత, మంథని ఎస్సై వెంకట కృష్ణ, షీ టీం ఎస్సై రాజేంద్రప్రసాద్, డాక్టర్ శివాని, ఆశా వర్కర్లు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# హన్మకొండ జిల్లా సోషల్ మీడియా కో-ఆర్డి నేటర్‌గా కేతిడి దీపక్ రెడ్డి



**హనుమకొండ ప్రతినిధి, మార్చి 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** హన్మకొండ జిల్లా సోషల్ మీడియా కో-ఆర్డి నేటర్ గా కేతిడి దీపక్ రెడ్డి ని నియమిస్తూ తెలంగాణా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సోషల్ మీడియా డిపార్టుమెంటు రాష్ట్ర కో-ఆర్డి నేటర్ నవీన్ పెట్టెం ఉత్తర్వులు జారి చేశారు.తెలంగాణా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సోషల్ మీడియా డిపార్టుమెంటు గతంలో నియమించిన జిల్లా కో-ఆర్డి నేటర్స్ జిల్లా కో-కోఆర్డి నేటర్స్ ను రద్దు చేసి కొత్తగా జిల్లా సోషల్ మీడియా కో-ఆర్డినేటర్స్ ని నియమించడం జరిగింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో పనిచేయనటువంటి కో-ఆర్డినేటర్లను తొలగిస్తూ కొత్తగా 33 జిల్లాలకు సోషల్ మీడియా జిల్లా అధ్యక్షులుగా నియమించడం జరిగింది. అందులో భాగంగా నేడు హన్మకొండ జిల్లా నుండి కేతిడి దీపక్ రెడ్డి హన్మకొండ జిల్లా సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ గా నియమించడం జరిగింది. కేతిడి దీపక్ రెడ్డి గతంలో హన్మకొండ జిల్లా కో-కోఆర్డినేటర్ గా పని చేసి మొన్న జరిగినటువంటి శాసన సభ ఎన్నికల్లో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపునకు సహకరించాడు. ఎన్నికల సమయంలో మాధమిక మాధ్యమాల ద్వారా ప్రజలను చైతన్యంతులను చేస్తూ కాంగ్రెస్ పార్టీ గెలుపు సహకరించినందుకు గాని కేతిడి దీపక్ రెడ్డి ని హన్మకొండ జిల్లా సోషల్ మీడియా అద్యక్షులుగా నియమిస్తూ తెలంగాణ స్టేట్ కో-ఆర్డినేటర్ టిపిసిసి సోషల్ మీడియా డిపార్టుమెంటు నవీన్ పెట్టెం ఉత్తరువులు జారి చేసారు.ఈ సందర్భంగా కేతిడి దీపక్ రెడ్డి మాట్లాడుతూ నా నియమాకానికి సహకరించి, ఎల్లా వేళలా అండగా ఉన్న వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే, హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అద్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

# పీడిత ప్రజల విముక్తి కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి యం.డి సర్వర్

**సర్వర్ చారిటబుల్ ట్రస్ట్, ఫాండేషన్ ఛైర్మన్ సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్**




**ములుగు జిల్లా, మార్చి 13(పీసీడబ్ల్యూ న్యూస్):** మల్లంపల్లి మండల కేంద్రంలోని రామచంద్రపురం గ్రామంలో సర్వర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తస్లీమా మహ్మద్ గారి ఆధ్వర్యంలో అణగారిన వర్గాల సాయుధ రైతాంగ పీడిత ప్రజల విముక్తి కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి యం.డి సర్వర్ అని సర్వర్ చారిటబుల్ ట్రస్ట్, ఫాండేషన్ ఛైర్మన్ సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ అన్నారు బుధవారం కామ్రేడ్ యం.డి సర్వర్ 74వ జయంతి నిర్వహించారు మండలంలోని రామచంద్రపూర్ గ్రామంలో సర్వర్ స్మారక స్థూపం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం తస్లీమా మాట్లాడుతూ నిరుపేదల అభ్యున్నతికి తన తండ్రి సర్వర్ చేసిన కృషి మరువలేనిదని ఈ ప్రాంతంలో ఆయన చేసిన సేవలను ప్రజలు గొప్పగా చెప్పుకుంటుంటే ఎంతో గర్వంగా ఉందని తస్లీమా అన్నారు.ఈ కార్యక్రమంలో దొంతి రాంరెడ్డి దొంతి ప్రతాప్ రెడ్డి రాజిరెడ్డి సాయిరెడ్డి సర్వర్ చారిటబుల్ ట్రస్ట్, ఫౌండేషన్ సభ్యులు గ్రామస్థులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు అందించుట లక్ష్యంగా చర్యలు

**- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు - ప్రతి తెలంగాణ పౌరునీ హెల్త్ ప్రొఫైల్ రూపకల్పన - నిరుపేద ఆటో కార్మికులందరికీ ఇండ్ల స్థలాల కేటాయింపు - రామగుండం ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో 355 అదనపు పడకల ఆసుపత్రి భవన నిర్మాణానికి శంకుస్థాపన**





**రామగుండం: మార్చి 13: (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలోని ప్రజలందరికీ కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలను ప్రభుత్వం ఉచితంగా అందించడమే లక్ష్యంగా పెట్టుకుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. బుధవారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు రామగుండం లోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో సింగరేణి నిధులు 142 కోట్ల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించే 355 అదనపు పడకల ఆసుపత్రి భవన నిర్మాణానికి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ లతో కలిసి భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ 142 కోట్ల అంచనా వ్యయంతో 355 అదనపు పడకల ఆసుపత్రి భవన నిర్మాణానికి ఈ రోజు ప్రజాప్రభుత్వం శంకుస్థాపన చేసిందని, ప్రజలకు అవసరమైన అన్ని రకాల వైద్య సేవలు అందించే విధంగా ఈ భవన నిర్మాణాన్ని సకాలంలో నిర్మిస్తామని అన్నారు. రామగుండం ప్రాంతంలో మెడికల్ కళాశాలకు అనుసంధానంగా నర్సింగ్ కళాశాలను సైతం ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు.దేశంలోనే అన్ని రాష్ట్రాలలో మన తెలంగాణ విద్య, వైద్యం రంగంలో అగ్ర భాగాన ఉండేవిధంగా ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, భావితరాలకు మానవ వనరులను అందించే విద్యను గత ప్రభుత్వాలు తీవ్ర నిర్లక్ష్యానికి గురి చేసాయని అన్నారు. ప్రతి తెలంగాణ పౌరుడీ హెల్త్ ప్రొఫైల్ రూపకల్పనకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆరోగ్యశ్రీ పథకం పరిమితిని 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచడం జరిగిందని, మన పెద్దపల్లి జిల్లాలో దాదాపు 2000 మంది లబ్ధిదారులు రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని వినియోగించుకున్నారని అన్నారు. ప్రాథమిక వైద్యం అందించే దిశగా కార్పొరేషన్ లో అవసరమైన చోట బస్తీ దవాఖానాల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించాలని మంత్రి అధికారులకు సూచించారు. ఆర్.ఎం.పి వైద్యులకు శిక్షణ అందించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని అన్నారు. వైద్య విద్యార్థులు ఎంబిబిఎస్ తో ఆపకుండా పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేయాలని, స్పెషలైజేషన్ చేయాలని అన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలలో విద్యార్థులకు బోధన అందించే సమయంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని, దానికి అవసరమైన మేర నిధులు సమకూర్చడం జరుగుతుందని మంత్రి తెలిపారు.ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్ మెషిన్ లెర్నింగ్ పై అవగాహన పెంచుకోవాలని అన్నారు. దేశంలోని ఎయిమ్స్ మొదలగు ప్రముఖ వైద్య కళాశాల స్థాయిలో మన ప్రభుత్వ వైద్య కళాశాలలో సైతం విద్యార్థులకు సదుపాయాలు కల్పిస్తామని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజులలో గ్యారంటీ పథకాల అమలు ప్రారంభించామని, 23 కోట్ల జీరో టికెట్స్ ఉచిత బస్సు ప్రయాణం క్రింద అందించామని అన్నారు. మహిళలకు ప్రభుత్వం కల్పించిన ఉచిత బస్సు ప్రయాణాన్ని జిల్లా కలెక్టర్ స్వతహాగా బస్సులో ప్రయాణించి పరిశీలించారని అన్నారు.మార్చి నెల నుంచి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా పథకం ప్రారంభించామని, తెల్ల రేషన్ కార్డు దారులందరికీ జీరో కరెంట్ బిల్లు వస్తుందని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ కార్యక్రమం ప్రారంభించామని, 24 గంటల వ్యవధిలో గ్యాస్ సబ్సిడీ సొమ్ము లబ్ధిదారుల ఖాతాలో జమ చేస్తున్నామని, ఆర్థిక వ్యవస్థను గాడిన పెడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను నెర వేరుస్తున్నామని అన్నారు.ఇండ్లు లేని నిరు పేదలందరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించా మని, రామగుండం ప్రాంతంలో నిరుపేద ఆటో కార్మికులందరికీ ఇండ్ల స్థలాలు అందిస్తామని మంత్రి తెలిపారు. ప్రజల గురించి సింగరేణి ఉంది అనే భావన వచ్చే విధంగా పనిచేయాలని , గోదావరిఖని పట్టణంలోని రోడ్లు డ్రైనేజీల అభివృద్ధి పై దృష్టి సారించాలని, సింగరేణి ఓపెన్ కాస్ట్ మైనింగ్ లో స్థానిక యువతకు 80 శాతం మేర ఉపాధి కల్పించడంలో సింగరేణి సంస్థ సహకరించాలని ఆయన సూచించారు. ఆర్.ఎఫ్.సి.ఎల్, ఎన్టిపిసి సంస్థలు సైతం స్థానిక యువతకు ఉపాధి కల్పించే కార్యక్రమాలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. రామగుండం ప్రాంతంలోని యువతకు పరిశ్రమలకు ఉపయోగపడే నైపుణ్యత కల్పించే శిక్షణ అందించేందుకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు దిశగా చర్యలు తీసుకుంటున్నామని, ముందుగా పెద్దపల్లిలో టాస్క్ సెంటర్ మంజూరు చేసామని, రామగుండం ఎమ్మెల్యే చొరవతో నైపుణ్య కేంద్రం త్వరలో ఏర్పాటు రామగుండంలో జరుగుతుందని అన్నారు. రామగుండంలో ఉన్న సింగరేణి, ఎన్టీపీసీ, ఆర్.ఎఫ్.సి.ఎల్ వంటి పరిశ్రమల అనుసంధానం చేసే విధంగా చిన్న సూక్ష్మ పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ఎం.ఎస్.ఎం.ఈ పార్క్ ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని అన్నారు. జిల్లాలో సాగునీటికి, త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా ఎక్కడ త్రాగునీటి ఇబ్బందులకు గురికాకుండా పటిష్ట చర్యలు తీసుకుంటామని అన్నారు. మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా వడ్డీ లేని రుణాలు అందించే విధంగా చర్యలు తీసుకుంటామని, మహిళలకు అందించే రుణాలతో వారు ఉపాధి అవకాశాలు పెంచుకోవాలని, బహుళ జాతి కంపెనీలతో పోటీపడే విధంగా మహిళా సంఘాలు రాణించాలని మంత్రి ఆకాంక్షించారు. మహిళా శక్తి పథకంలో భాగంగా ప్రతి గ్రామంలో ఉన్న పాఠశాల నిర్వహణను మహిళా సంఘాలకు అప్పగించే కార్యక్రమం అమ్మ కార్యక్రమం క్రింద చేపడుతున్నామని అన్నారు. గతంలో మహిళలను లక్షాధికారులను చేస్తామని చెప్పామని, ప్రస్తుతం మహిళలను కోటీశ్వరులు చేయాలని లక్ష్యంతో మహిళా శక్తి కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ 142 కోట్ల సింగరేణి నిధులతో 5 అంతస్థులలో 355 పడకలతో ఆధునిక ఆసుపత్రి భవనంని నిర్మించి వైద్య కళాశాలకు అనుసంధానం చేయడం జరుగుతుందని అన్నారు. ప్రజలకు అవసరమైన అన్ని రకాల వైద్య సదుపాయాలను రామగుండంలో అందే విధంగా ఆసుపత్రి నిర్మాణం ఉంటుందని అన్నారు.పెద్దపెల్లి జిల్లాలో అధికార యంత్రాంగం మంత్రిగారి ఆదేశాల మేరకు విద్య, వైద్య , వ్యవసాయంపై అధిక శ్రద్ధ చూపిస్తుందని, ముందస్తుగా జిల్లా వ్యాప్తంగా 20 గ్రామాలలో రీడింగ్ భవనాలు నిర్మించడం వల్ల పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న దాదాపు 2 వేల మంది యువకులు లబ్ధి పొందుతున్నారని, ప్రభుత్వ పాఠశాలలో అవసరమైన మౌళిక వసతుల కల్పన జరుగుతుందని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థాయి నుంచి జిల్లా ఆసుపత్రి, రామగుండం మెడికల్ కళాశాల వరకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. జిల్లాలోని ఆసుపత్రులలో ఉన్న సదుపాయాలను మంత్రి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ రామగుండం ఆస్పత్రికి ఆర్వో ప్లాంట్ , సిటి స్కాన్ మంజూరు చేశారని తెలిపారు. రామగుండం వైద్య కళాశాల ఆసుపత్రికి సిటీ స్కాన్ వచ్చిందని, త్వరలోనే వాటి సేవలు ప్రారంభిస్తామని, వైద్య కళాశాలకు అనుసంధానంగా నిర్మిస్తున్న 355 అదనపు పడకల ఆసుపత్రి భవనాన్ని సైతం నిర్దేశిత 15 నెలల కాలంలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ రామగుండంలో వైద్య కళాశాల ఏర్పాటు చేయాలని తాము చేసిన పోరాటాలు, ఒత్తిడి ఫలితంగా గత ప్రభుత్వం సింగరేణి సంస్థ ద్వారా రామగుండంలో వైద్య కళాశాల పనులు చేపట్టిందని అన్నారు.రామగుండంలోని వైద్య కళాశాలకు అధునాతన ఆసుపత్రి ఉండాలనే సంకల్పంతో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి ప్రత్యేక చొరవ తీసుకుని 142 కోట్లతో 355 అదనపు పడకల ఆసుపత్రి భవనం మంజూరు చేయడం జరిగిందని, దీనికి మరిన్ని నిధులు మంజూరు చేసి సూపర్ స్పెషాలిటీ వసతులు సైతం ఇక్కడి ప్రజలకు కల్పించాలని ఎమ్మెల్యే కోరారు. ప్రజలకు మంచి వైద్య సదుపాయాలు అందాలనే ఉద్దేశంతో రామగుండం ఆసుపత్రికి నర్సులను ప్రభుత్వం కేటాయించిందని, ఆరోగ్యశ్రీ పరిమితిని సైతం ఐదు లక్షల నుంచి 10 లక్షలకు పెంచడం జరిగిందని అన్నారు. ఎన్నికల సందర్భంగా మేనిఫెస్టో రూపోందించిన మంత్రి శ్రీధర్ బాబు, వాటి అమలు లోనూ కీలకపాత్ర పోషిస్తున్నారని అన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీ అమలు దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, ఇందిరమ్మ ఇండ్లు పథకాలు ప్రారంభించామని అన్నారు. రామగుండం ప్రాంత అభివృద్ధికి సైతం ప్రభుత్వం కట్టుబడి ఉందని, గతంలో మున్సిపల్ కార్పొరేషన్ గా రామగుండం ఏర్పాటు చేసిన ఘనత శ్రీధర్ బాబుకే దక్కుతుందని అన్నారు. రామగుండం కార్పొరేషన్ అభివృద్ధి కోసం మంత్రి ప్రత్యేకంగా 100 కోట్ల నిధులు, అదేవిధంగా గ్రామీణ ప్రాంత అభివృద్ధి కోసం 30 కోట్ల నిధులను మంజూరు చేశారని, స్కిల్ సెంటర్ నిర్మాణ పనులు జరుగుతు న్నాయని తెలిపారు. రామగుండం ఎత్తిపోతల పథకం చివరి పనులు పూర్తిచేస్తే 12 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతుందని , అదేవిధంగా పాలకుర్తి ఎత్తిపోతల పథకాన్ని సైతం ప్రభుత్వం మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో రామగుండం మేయర్ బంగి అనిల్ కుమార్, వైద్య కళాశాల ప్రిన్సిపల్ హిమబిందు, సింగరేణి ఆర్ జి ఎం 1 జీఎం శ్రీనివాస్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వానికి నిదర్శనం తూడి లచ్చయ్య



**గంగాధర, మార్చి 13(పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గంగంగాధర మండలం ర్యాలపల్లి గ్రామానికి చెందిన తేట్టే ఎల్లయ్య గత కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదం లో మృతి చెందిన విషయం ర్యాలపల్లి తుడి లచ్చన్న యువసేన సభ్యుల ద్వారా తెలుసుకున్న తూడి లచ్చన్న గారు వారి కుటుంబాన్ని పరామర్శించి 10,000/-పది వేయిల రూపాయల ఆర్థిక సహాయం చేసారు కుటుంబ సభ్యులు మరియు గ్రామస్థులు లచ్చన్న గారికీ కృతజ్ఞతలు తెలిపారు.

## పీఎం సూరజ్ జాతీయ పోర్టల్‌ను లాంఛనంగా ప్రారంభించిన మోడీ





**హనుమకొండ ప్రతినిధి, మార్చి 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** పీఎం సూరజ్ జాతీయ పోర్టల్ ను న్యూఢిల్లీ నుండి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ లాంఛనంగా బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని సమావేశపు హాల్ లో వీడియో కాన్ఫరెన్స్ ను ఏర్పాటు చేయగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా,లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మాధవి లత, ఇతర అధికారులతో పాటు వివిధ సంక్షేమ పథకాలను అందుకున్న లబ్ధిదారులు పాల్గొన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఉపన్యాసం వీక్షించారు. సఫాయి కర్మచారిలకు ఈ పథకం ద్వారా చేకూర్చే లబ్ధిని ప్రధాని వివరించారు. ఆయుష్మాన్ కార్డ్స్ అందజేయడం జరుగుతుందని అన్నారు. పీఎం సూరజ్ పోర్టల్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని వీక్షించేందుకు జిల్లా కలెక్టరేట్ లో కెనరా బ్యాంక్ అధికారులు ఏర్పాట్లు చేశారు.

# 80 సంవత్సరాల తర్వాత వెలుగులోకి వస్తున్న వెంకటేశ్వర స్వామి

**- ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకొని దేవాలయాన్నిఅభివృద్ధి చేయండి**





**తొర్రూర్, మార్చి 13(పిసిడబ్ల్యూ న్యూస్):** గ్రామ శివారులో వెలిసి 80 సంవత్సరాలు కావస్తున్న విషయం వెలుగులోకి రాలేదు. పూర్వీకులకు కొందరికి మాత్రమే వెంకటేశ్వర స్వామి ఐక్కడ ఉన్నాడనితెలుసు అని అంటున్నారు. నిత్య పూజలు అందుకొని వెంకటేశ్వర స్వామి ఇన్ని సంవత్సరాలు అయినా బండరాయికి చెక్కు చెదరకుండా వెలిసి ఉన్నాడు.. కొందరు పెద్దవారు ఈ విషయాలను చర్చించుకోవడం ఒక విశ్వబ్రాహ్మణుని చెవిలో పడగా అక్కడికి వెళ్లి చూశానని అన్నారు. గ్రామంలో ఉన్న శివాలయానికి అనుసంధానంగా వెంకటేశ్వర స్వామి గ్రామ పొలిమేరలో వెలిసాడని గతంలో ఈ ఇద్దరు దేవుళ్లకు మొక్కులు చెల్లించుకొని భక్తులు సన్నూర్ కి వెళ్లే వారిని అన్నారు. ఈ దేవుడి చుట్టూ ఐదు ఎకరాల మాన్యం ఉందని గ్రామస్తులు కొందరు అట్టి భూమిని పొలం చేసుకొని దున్నుకుం టున్నారని పేర్కొంటున్నారు .ఈ వెంకటే శ్వర స్వామి నీ వెలుగులోకి తెచ్చేందుకు గ్రామ విశ్వబ్రాహ్మణ పూజారి క్రాంతి కుమార్ పి సి డబ్ల్యూ న్యూస్ జర్నలిస్టు దృష్టికి తీసుకువచ్చారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం గుర్తూర్ గ్రామ శివారులో దేవుడు వెలిసి ఉన్నాడు తొర్రూరు నుండి నర్సంపేట వెళ్లే రహదారిలో ఊకలు స్టేజికి అతి సమీపంలో స్వయంభుగా వెలసిన దేవుడు. పూజారి క్రాంతి కుమార్ మాట్లాడుతూ గతంలో గ్రామం నుండి ఊకల్లుకు గ్రామానికిరహదారి ఉండేదని రైతులు రహదారిని అన్యాక్రాంతం చేసి దారి లేకుండా చేశారని ఈ దేవాలయంపై ప్రజా ప్రతినిధులు శ్రద్ధ తీసుకొని అభివృద్ధి చేసి పర్యాటక కేంద్రంగా చేస్తే బాగుంటుందని పక్కనే రాముని చెరువు అతి సమీపంలో ఉండటం ఎంతో ప్రసిద్ధి అయ్యే విధంగా ఉంటుందని అన్నారు.

# ప్రజలు ఓడించి ఇంటికి పంపిన తప్పుడు ఆరోపణలు సరైంది కాదు

**- ఇకనైనా బుద్ధి తెచ్చుకో... సక్రమ మార్గాన్ని నడుచుకో...**

**తోరూర్, మార్చి 13,(పిసిడబ్ల్యూ న్యూస్):** అధికారం కోల్పోయిన ఓడిపోయిన విషయాన్ని మరిచిపోయి అధికారంలో ఉన్నట్లు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మతిభ్రమించి మాట్లాడుతున్నాడని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ విమర్శించారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ క్యాంపుకార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఈ విషయాలను వెల్లడించారు.. పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి నియోజకవర్గ అభివృద్ధిపై అవగాహన లేదని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అనటం ఆయన అవగాహన రాయిక్యానికి నిదర్శనమని అన్నారు. ఓడిపోయిన మత్తు దిగలేదని అధికారంలో ఉన్నానని అహంకారంతో మాట్లాడటం విడుదూరంగా ఉందని అన్నారు. సాగునీటి విడుదలపై టీఆర్ఎస్ నాయకులు తప్పుడు ఆరోపణలు సరికాదని వ్యవసాయానికి చివరి ఆయకట్టు వరకు రాష్ట్ర ప్రభుత్వం సాగునీరు అందిస్తుందని తాగునీటి అవసరాలకు ప్రాతినిధ్యం ఇవ్వడంతో పాటు వ్యవసాయ రంగానికి ,ఆరుతడి పంటలకు నీటిని అందించడం జరుగుతుందన్నారు రాజకీయ లబ్ధి కోసం టీఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రకటనలు చేస్తున్నారని అసత్య ప్రచారాలు, అవాస్తవ ఆరోపణలు ప్రజాభిమానాన్ని పొందలేరని తెలిపారు. నియోజకవర్గ రైతాంగాన్ని వారు పడుతున్న సమస్యలపై ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి అహర్నిశలు పాటుపడుతున్నారు అని పేర్కొన్నారు.ఈ సమావేశంలో పార్టీ పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్ మున్సిపల్ వైస్ చైర్మన్ జినుగు సురేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీనాయకులు మేరుగు మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





## పదవ తరగతి వీడ్కోలు కార్యక్రమంలో దాసరి ఉష



**ఓదెల, మార్చి 13 (పిసీడబ్ల్యూ న్యూస్):** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం కనగర్తి గ్రామంలో బుధవారం రోజున దాసరి పద్మహనుమయ్య జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల 10 వ తరగతి విద్యార్థుల వీడుకోలు సమావేశం లో పాల్గొన్నబీఎస్పీ పెద్దపల్లి నియోజకవర్గ కరీంనగర్ పార్లమెంట్ ఇంఛార్జి దాసరి ఉష. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు వీడుకోలు వేడుకలు ఘనంగా ఏర్పాటు చేసిన ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలుపుతూ విద్యార్థులకు 10 వ తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలను సాధించుకోవాలి అన్నారు.అందరూ అన్ని రంగాలలో ముందంజలో ఉండాలనీ విద్యార్థులకు ముందుగా చెప్పడం జరిగింది.దాసరి పద్మా హన్మయ్యా జెడ్ పి హెచ్ ఎస్ లో చదివి 10 %ఊూ% సాధించిన ప్రతి విద్యార్థి కి ఒక లక్ష నగదు బహుమతి ఇస్తున్నట్టు దాసరి ఉషా పద్మా హన్మయ్యా ఫౌండేషన్ చైర్మెన్ తెలిపారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు, పెద్దపల్లి నియోజకవర్గ మహిళా కన్వీనర్ అముదల అరుణ,బీఎస్పీ నాయకులు బండ నిఖిల్, కవిత,బీఎస్పీ కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా చర్యలు చేపట్టాలి

**- జిల్లా ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి**



**వరంగల్, మార్చ్ 13(పిసిడబ్ల్యూ ప్రతినిధి):** బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాలులో ఆమె జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస్ తో కలసి రంజాన్ పర్వదినం నేపథ్యంలోఇంచార్జి జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి సౌజన్య అధ్యక్షతన జరిగిన సంబంధిత ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు, ముస్లిం మత పెద్దలతో పండుగ నిర్వాహణ ఏర్పాట్లపై సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని మసీదులు, ఈద్గాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు తగినంత లైటింగ్, పటిష్ట పారిశుద్ధ్యం చేయాలన్నారు. పోలీసు, జి డబ్ల్యూ ఎం సి, ఇతర శాఖల సమన్వయం తో పండుగ నిర్వహణ ఏర్పాట్లను చేయాలన్నారు. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు ఏర్పాట్ల విషయమై అదనపు కలెక్టర్, అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అడిషనల్ కమిషనర అనీస్ ఉర్ రషీద్, ఎన్పిడిసిఎల్ ఎస్ ఈ మధుసూదన్, ఏసీపీలు నందిరామ్ నాయక్, సీఎం హెచ్ ఓ రాజేష్, ఇంజనీరింగ్ అధికారులు, ముస్లిం మత పెద్దలు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సైడ్ కాలువ నిర్మాణపు పనులను ప్రారంభించిన ఎంపీపీ కందగట్ల కళావతి



**సంగెం, మార్చి 13 (పీసీడబ్ల్యూ న్యూస్):** సంగెం మండలంలోని కుంటపల్లి గ్రామంలో మండల ప్రజా పరిషత్ 3.60.000నిధులతో సైడ్ కాలువ నిర్మాణ పనులను ఎంపీపీ కందకట్ల కళావతి ప్రారంభించారు. ఎంపీపీ కళావతి మాట్లాడుతూ మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని, గ్రామాల సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సంగెం మండల రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు కందగట్ల నరహరి ,జున్న కోరుమల్ల పి ఏ సి ఎస్ డైరెక్టర్. మాజీ సర్పంచులు కావటి వెంకటయ్య , ఎలుగోయా లింగయ్య పంచాయతీ సెక్రట్రీ ఎండీ వాజిత్ హమ్మద్, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు పెంతల ప్రతాప్ కాగితాల జగన్నాథ చారి జున్న రాజమల్లు దానం స్వామి జున్న దేవేందర్ జున్న రాజు జక్క దుడయ్య,చిర్ర మొగిలి చిర్ర సాంబరాజు చిర్ర ఆనంద్, చిర్ర సునీల్,పులిపాటి మధు,జుక్క చేరాలు,చిర్ర ప్రకాష్ జున్న రమేష్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ బిఆర్ఎస్ అభ్యర్థిగా కడియం డాక్టర్ కావ్య

**హనుమకొండ ప్రతినిధి, మార్చి 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ లోక్ సభ బీఆర్ ఎస్ అభ్యర్థిగా మాజీ మంత్రి, స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కుమార్తె కడియం డాక్టర్ కావ్యకు టికెట్ కేటాయించారు. ఈ మేరకు పార్టీ అధినేత ఆమె పేరును ప్రకటించారు. హైదరాబాద్ లో వరంగల్ ఎంపీ స్థానంపై బుధవారం కేసీఆర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. అయితే నేతలంతా అరూరి రమేష్ ను అభ్యర్థిగా ప్రతిపాధించగా.. అతడు నో చెప్పడంతో కేసీఆర్ వరంగల్ కు చెందిన బీఆర్ఎస్ ముఖ్య నేతలు, ప్రజాప్రతినిధులు, నాయకులతో చర్చించి వారి అభిప్రాయాలకు అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అదే విధంగా చేవెళ్ల నియోజకవర్గం నుంచి ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన కాసాని జ్ఞానేశ్వర్‌కు టికెట్ కేటాయించారు. ఈ సందర్భంగా ఇరువురు నేతలకు పార్టీ ఆఫీస్ నుంచి సమాచారం అందజేశారు. కాగా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మరో స్తానమైన మహబూబాబాద్ ఎంపీ స్థానాన్ని సిట్టింగ్ ఎంపీ మాలోత్ కవితకే కేటాయించారు.



# ప్రజా చైతన్యం కోసమే బిసి మహా పాదయాత్ర

**- చట్టసభల్లో బిసి వాటా సాధనే లక్ష్యంగా 13 రోజులుగా పాదయాత్ర**
**- చట్టసభల్లో బిసిల వాటా కోసం ఐక్యం అవండి**
**- ఆల్ ఇండియా ఒబిసి నాయకుల పిలుపు**





**నల్గొండ, మార్చి 13 (పిసిడబ్ల్యూ న్యూస్):**చట్టసభల్లో బి.సి వాటా సాధన కోసం ఆల్ ఇండియా ఒబిసి ఆధ్వర్యంలో గత 13 రోజులుగా కొనసాగుతున్న బి.సి మహా పాదయాత్ర 256 కిలోమీటర్లు పూర్తి చేసుకొని బుధవారం సూర్యాపేట జిల్లా అర్వపల్లి మండల కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా మండల కేంద్రంలో కరపత్రాలు పంచి, పాటలతో ప్రచారం చేసి కూడలిలో ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్, తెలంగాణ బి.సి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్, హిందూ బి.సి మహాసభ రాష్ట్ర అద్యక్షులు బత్తుల సిద్దేశ్వర్లు, జాక్ వైస్ చైర్మన్లు వెలుగు వనిత, పటేల్ వనజలు ప్రసంగం చేశారు. వంద కులాలుగా, వంద వర్గాలుగా విడిపోయి నిత్యం శ్రమ చేస్తూ జీవించే సబ్బండ కులాలను చైతన్యం చేసి చట్టసభల్లో బి.సి ల వాటా సాధించడం కోసమే మహా వీరుల స్పూర్తితో మహా పాదయాత్ర చేస్తున్నామని వారన్నారు. ఐకమత్యంగా పోరాడితేనే చట్టసభల్లో బి.సి వాటా సాధిస్తామని అన్నారు. ప్రజాస్వామ్య దేశంలో చట్టాలు, ప్రణాళికలు రూపొందించే చట్టసభల్లో బి.సి లకు జనాభా దామాషా ప్రకారం వాటా లేనందునే బి.సి లు వలసలు పోవడమే కాకుండా బతకలేక బలిదానాలు చేసుకుంటున్నారని వారన్నారు. దేశ స్వాతంత్ర పోరాటం నుండి తెలంగాణ పోరాటం వరకు ఎన్నో పోరాటాల్లో కీలకపాత్ర పోషించిన బి.సి లు నేడు బిసిల కోసం జరిగే పోరులో లక్షలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. బిసి వీరులు పండుగ సాయన్న, కొండా లక్ష్మణ్ బాపూజీ, బెల్లి లలితక్క, ఉ.సా, శ్రీకాంతచారి, మారోజు వీరన్న, దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ, సర్దార్ సర్వాయి పాపన్న ల జన్మస్థలాలను సందర్శిస్తూ సాగుతున్న మొదటి దశ పాదయాత్రను ప్రజలు, ప్రజా సంఘాలు, పార్టీలకతీతంగా కలసి నడిచి జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. చట్టసభల్లో బి.సి వాటా సాధించే వరకు ఈ పోరాటం కొనసాగుతుందని, పార్లమెంటు ఎన్నికల తర్వాత ఢిల్లీ వరకు బి.సి దండయాత్ర కొనసాగుతుందని అన్నారు. సకల సామాజిక రంగాల్లో సమాన వాటా దక్కాలంటే చట్టసభల్లో సమాన వాటా ద్వారానే సాధ్యమవుతుందని, అన్ని రాజకీయ పార్టీలు బిసి నాయకులను జిల్లా స్థాయి నాయకత్వం వరకే పరిమితం చేస్తున్నారని, బిసిలను అసెంబ్లీ, పార్లమెంటులల్లో అంటరానివారిగా చేశారని, చట్టసభల్లో బి.సి వాటా కోసం పార్లమెంటులో చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి పనిలో బి.సి లు ఉండి ఎంతో శ్రమ చేస్తున్నప్పటికీ పాలనలో మాత్రం వాటా దక్కడం లేదని అన్నారు. ఎన్నో ఉద్యమ అనుభవాలు, ఎన్నో త్యాగాలు చేసిన చరిత్ర కలిగిన బి.సి లు నేడు చట్టసభల్లో వాటా కోసం ఉద్యమించాల్సిన చారిత్రక అవసరం వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జాక్ వైస్ చైర్మన్లు పటేల్ వనజ, వెలుగు వనిత, ఏటిగడ్డ అరుణ పటేల్, నాయకులు సింగారపు అరుణ, బుచ్చిబాబు, గడిపిపె విమల, బాలస్వామి, ఎర్రమల్ల శ్రీను, ఎర్ర శ్రీహరి గౌడ్, గిరగాని బిక్షపతి గౌడ్, అజయ్ పటేల్, చాపర్తి కుమార్ గాడ్గే, అనంతుల రాంప్రసాద్, కొంగర నరహరి, సుజాత, విశ్వపతి, కుంట విజయ్ వ్వి కుమార్, సూరారపు రమారెడ్డి, సుదర్శన్ తదితరులు పాదయాత్ర బృందంలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ఎన్ఆర్ఐ సంస్థ బెస్ట్ రన్నర్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో డ్యూయల్ డెస్కుబహూకరణ

**- సుమారు రెండు లక్షల 50 వేల రూపాయల విలువ చేసే హెచ్‌పి స్కానర్,జిరాక్స్ మిషన్,సైన్స్ ల్యాబ్ లాంగ్ టేబుల్**








**సంగెం,మార్చి 13 (పీసీడబ్ల్యూ న్యూస్):** సంగెం మండలంలోని మొండ్రాయి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మౌళిక సదుపాయాలను కల్పిస్తూ వారి సౌకర్యార్థం బెస్ట్ రన్నర్స్ ఆర్గనైజేషన్ వారి ఆధ్వర్యంలో దాదాపు రెండు లక్షల 50 వేల రూపాయలను వెచ్చించి డ్యూయల్ డెస్కు, హెచ్ పి స్కానర్ కమ్ జిరాక్స్ మిషన్, సైన్స్ ల్యాబ్ నిర్వహణ కోసం లాంగ్ టేబుల్ ను డొనేట్ చేశారు.ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.విజయ అధ్యక్షత వహించారు. బెస్ట్ ఆర్గనైజేషన్ కు చెందిన ప్రతినిధులు శ్రీనివాస్ , రమేష్, వీరేశలింగం భాగ్యలక్ష్మి, హరిత పాల్గొన్నారు. విద్యార్థులు, గ్రామస్థులు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులందరిచేత బెస్ట్ రన్నర్స్ ఆర్గనైజేషన్ సంస్థ ప్రతినిధులందరికీ ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధి శ్రీనివాస్ మాట్లాడుతూ సంగెం మండలంలో అత్యధిక విద్యార్థినీ విద్యార్థులు ఉన్న మొండ్రాయి గ్రామ పాఠశాలకు తమ సంస్థ ద్వారా 8,9, 10వ తరగతుల విద్యార్థుల కోసం 34 విశాలమైన త్రీ సీటింగ్ కెపాసిటీ గల డ్యూయల్ డెస్క్ లను, సైన్స్ ప్రయోగాల కోసం లాంగ్ టేబుల్ ని స్కానర్ కమ్ జిరాక్స్ మిషన్ ను బహుకరించడం సంస్థకు,మాకు చాలా ఆనందం కలగజేస్తుందన్నారు. ముందు ముందు మా సంస్థ ద్వారా మిగతా క్లాస్ విద్యార్థులకు కూడా అవసరమైన అన్ని సదుపాయాలను కల్పిస్తామని తెలియజేశారు.విద్యార్థులు ఏ దురలవాట్లకు బానిసలు కాకుండా శ్రద్ధగా చదువుకొని జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకుని తిరిగి సమాజానికి తమ వంతుగా సేవలను అందించాలని కోరారు.తల్లిదండ్రుల మాటలను గుర్తుపెట్టుకుని సమాజంలో ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. వచ్చే సంవత్సరం దూర ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థినిల కోసం సైకిళ్లు కావాలని సంస్థ ప్రతినిధులను గ్రామ పెద్దలు కోరగా వారు అంగీకరించి వచ్చే విద్యా సంవత్సరంలో అన్ని రకాల సదుపాయాలను కల్పిస్తామని హామీ ఇచ్చారు.అదేవిధంగా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మజ కోరిక మేరకు పాఠశాలకు అవసరమో లిస్టు తయారుచేసి ఇవ్వండి అని మా బెస్ట్ రన్నర్స్ ఆర్గనైజేషన్ ద్వారా మీకు తప్పకుండా మా సంస్థ తరఫున విద్యార్థుల సౌకర్యార్థం అన్ని సదుపాయాలను కల్పిస్తామని శ్రీనివాస్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గూడా కుమారస్వామి,ఎంపీటీసీ రాణి,మొగిలి,మాజీ ఎస్ఎంసి చైర్మన్ మదుత కేశవులు, మాజీ వైస్ చైర్మన్ రేణుక, కార్యదర్శి అనిత ,మొండ్రాయి గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు లెంకలపల్లి మొగిలి, గ్రామ సేవా సమితికి చెందిన కక్కెర్ల వీరస్వామి, పరికి యాకయ్య, కందుకూరి ఈశ్వరాచారి, కారోబార్ రాజు, దామెరుప్పుల వీరభద్రయ్య, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని బెస్ట్ రన్నర్స్ ఆర్గనైజేషన్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎలమంచి తండా బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరిక

**- పార్టీలో తగిన గుర్తింపు లేదు - బానోతు బద్రు నాయక్ - సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీ లో చేరం - మాజీ ఉపసర్పంచ్ సురేష్ నాయక్**

**మరిపెడ, మార్చి 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గం మరిపెడ మండలం ఉమ్మడి గ్రామపంచాయతీ అనేపురం లో బిఆర్ఎస్ పార్టీకి గట్టి షాక్ తగిలింది. గత 30 సంవత్సరాలుగా మాజీ ఎమ్మెల్యే నమ్ముకుని వెన్నంటూ ఉండి నడిచిన కానీ పార్టీ తగిన గుర్తింపు లేదు అనీ గుగులోతు రవి నాయక్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి , ఎలమంచి తండా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వీరన్న నాయక్ ఆధ్వర్యంలో ఎలమంచిలి తండా టిఆర్ఎస్ పార్టీ మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు బానోతు భద్రునాయక్ , ఎలమంచి తండా గ్రామ టిఆర్ఎస్ పార్టీ ఉపసర్పంచ్ బుఖ్య సురేష్ నాయక్,సుమారు వందమంది నాయకులు బిఆర్ఎస్ పార్టీని వీడి డోర్నకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్పు డాక్టర్ రామచంద్ర నాయక్ ఆధ్వర్యంలో పార్టీ కండువా కప్పుకోవడం జరిగింది. వారిని డాక్టర్ రామచంద్రనాయక్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో ఎలమంచి తండా బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు దామ్ల, గ్రామ వార్డు మెంబర్ బానోతు హుస్సేన్ నాయక్, ఫుల్ సింగ్, కొక్య, సేవు, రెడ్డి, మలు, వెంకన్న, రమేష్ ,రాములు, భావుసింగ్, అనిల్, తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరాడు.



## సహకార సంఘాల అభివృద్ధికి చర్యలు

**- పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్**

**పెద్దపల్లి జిల్లా,మార్చి 13: (పిసిడబ్ల్యూ న్యూస్):** పెద్దపల్లి జిల్లాలో ఉన్న వివిధ సహకార సంఘాల అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ తెలిపారు. బుధవారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్‌లో జిల్లా సహకార అభివృద్ధి కమిటీ సమావేశాన్ని కమిటీ సభ్యులతో నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ సహకార రంగాలలో అభివృద్ధి కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని, డైరీ, మత్స్య, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో ప్రభుత్వం ద్వారా చేపడుతున్న వివిధ పథకాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని, ప్రభుత్వం అందించే పథకాలను వినియోగిస్తూ సహకార సంఘాలను ఆర్థిక సంస్థలుగా శక్తివంతం చేయాలని అన్నారు. పంచాయతీ స్థాయిలో ప్రాథమిక వ్యవసాయ సంఘాలలో అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించాలని, 20 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లోని సాధారణ సేవా కేంద్రం ద్వారా రైతులకు అన్ని సౌకర్యాలు అందుబాటులోకి తేవడం కొరకు సహకార సంఘాలు చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి శ్రీ మాల, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రవీందర్, జిల్లా మత్స్యశాఖ అధికారి, కరీంనగర్ జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ లిమిటెడ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్, డిప్యూటీ జనరల్ మేనేజర్‌లు పాల్గొన్నారు.

